www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 53 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు సోమవారం సెప్టెంబర్ 28,2026 పేజీలు:12 వెల.10/-

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు..
### ఏఐ ఖాతాల్లోకి చొరబాటు

ఫోన్లు/ కంప్యూటర్లలోకి చొరబడి వ్యక్తిగత సమాచారం తస్కరించడం లేదా అందినకాడికి దోచుకోవడం సైబర్ నేరగాళ్ల పంథా . ఇప్పుడు కొందరు సైబర్ నేరగాళ్ల కన్ను ఏఐ ఖాతాలపై పడింది ఇందుకోసం కంపెనీలు వినియోగించే ఖరీదైన ఏఐ మోడళ్ల యాక్సెస్‌ను సాధించి కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. ఇందుకోసం ఆయా కంపెనీల కంప్యూటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కూడా వినియోగించుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా దాడులు పెరిగాయని గూగుల్ థ్రెట్ ఇంటెలిజెన్స్ గ్రూప్ నిపుణులు పేర్కొంటున్నారు. ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ, ఆంత్రోపిక్ క్లాడ్ అధునాతన వెర్షన్లు ఖరీదుతో కూడుకున్నవి. పైగా వాటిని రన్ చేయాలంటే కంప్యూటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా అవసరం.

## ఉగ్రవాదం ఉన్నంతకాలం.. మా దాడులకు సిద్ధంగా ఉండండి:

### పాక్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక



జాతీయ భద్రత విషయంలో భారత్ ఎన్నడూ రాజీపడబోదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వారిని అంతం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేస్తే.. దాని ఫలితానికి సిద్ధంగా ఉండాలని పాకిస్థాన్ (ఘ్రుఎఆర్ఘుఅ)ను హెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది తప్ప యుద్ధాన్ని గానీ.. మరో దేశ భూభాగాన్ని గానీ కోరుకోదన్నారు. ఎవరిపైనా బెదిరింపులకూ పాల్పడబోదన్నారు. అయితే ఈ మౌనాన్ని బలహీనత అనుకుంటే తగిన రీతిలో బదులిస్తుందని హెచ్చరించారు. జాతీయ మీడియా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

2లో

## ‘గేమ్ క్రాఫ్ట్’కు షాక్..
### రూ.442 కోట్ల ఆస్తుల్ని జప్తు చేసిన ఈడీ




దిల్లీ: ఆన్‌లైన్ గేమింగ్ మోసాల ఆరోపణలు ఎదుర్కొంటున్న ‘గేమ్స్ క్రాఫ్ట్’, సంస్థకు భారీ షాక్ తగిలింది. ఇది వరకే రూ.2,400 కోట్లకుపైగా ఆస్తుల్ని జప్తు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ .. తాజాగా మరో రూ.442 కోట్ల విలువైన ఆస్తుల్ని అటాచ్ చేసింది. సంస్థకు చెందిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, వాణిజ్య భవనాలు, విల్లాలు, నివాససముదాయాలు, గ్రేమ్ క్రాఫ్ట్ టెక్నాలజీస్ యజమానుల పేరిట ఉన్న స్థిర, చరాస్థులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

2లో

## అక్టోబరు 12 నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు



తిరుమల: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. చాంద్రమానం ప్రకారం మూడేళ్లకోసారి అధికమాసం వస్తుంది. ఇలావచ్చిన సందర్భాల్లో కన్యామాసం(భాద్రపదం)లో వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా నవరాత్రుల్లో (ఆశ్వయుజం) నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.

2లో

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించబోము : మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

- ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్
- భద్రత విషయంలో రాజీ ఉండదు
- ఉగ్రవాదానికి మద్దతుపై కఠిన చర్యలు
- సర్జికల్ స్ట్రైక్స్‌కు పదేళ్లు
- లాంచ్‌ప్యాడ్లే లక్ష్యంగా ఆపరేషన్
- సైనికుల ధైర్యసాహసాలకు ప్రశంసలు
- ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా పోరాడాలి
- ఏపీలో పురాతన బావి శుభ్రత వీడియోను మోదీ పంచుకున్నారు





ఉగ్రవాదంపై భారత్ ‘జీరో టాలరెన్స్’ విధానాన్ని అనుసరిస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ భద్రతకు ముప్పు కలిగించే ఏ చర్యనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఆదివారం ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో.. టెర్రరిజంపై దేశం అవలంభిస్తున్న విధానాన్ని ప్రధాని వివరించారు. “దేశ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే శక్తులపై కఠినంగా వ్యవహరిస్తాం. ఉగ్రదాడులకు భారత్ తగిన సమాధానం ఇస్తోంది” అని మోదీ (జూఎ ఎశీఙఱ) పేర్కొన్నారు.
సర్జికల్ స్ట్రైక్స్ చేపట్టి పదేళ్లు అవుతోందని ప్రధాని గుర్తుచేశారు. నాడు ఉగ్రవాదుల లాంచ్‌ప్యాడ్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా 2016లో సదరు ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. రాత్రికి రాత్రే ఆపరేషన్ పూర్తి చేసి సైనికులు తిరిగి వచ్చారని చెప్పారు. ఉగ్రవాదానికి సంబంధించిన కీలక కేంద్రాలు, శిక్షణ, ఆయుధాలు, నిధుల వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నామని వివరించారు. ఉగ్రవాదంపై పోరులో సాయుధ బలగాల ధైర్యసాహసాలను ప్రధాని ప్రశంసించారు. దేశ రక్షణ కోసం వారు చేసిన త్యాగాలను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో దేశం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.
మాన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని యువత ఓ పురాతన బావిని శుభ్రం చేస్తున్న వీడియోను మోదీ పంచుకున్నారు. చెత్తచెదారంతో కూడిన బావిని యువకులు శుభ్రం చేస్తున్నట్లు అందులో కనిపిస్తోంది. గతంలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని పురాతన బావిని శుభ్రం చేయడాన్ని మోదీ ప్రస్తావించిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో 2బి బార్‌లకు దరఖాస్తుల ఆహ్వానం



హైదరాబాద్: తెలంగాణలో 41 బార్ల(2బీ)కు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. క్యూర్ పరిధిలో 14.. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో 27 బార్లకు దరఖాస్తులను స్వీకరించనుంది. 2బీ బార్ల దరఖాస్తుకు రుసుము రూ.లక్షగా నిర్ణయించారు.

2లో

## హుస్సేన్‌సాగర్ తీరాన 35 వేల మందితో ‘పింక్ పవర్ రన్ 3.0’

- రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనకు కదలిన రన్నర్స్
- నెక్లెస్‌రోడ్డుపై పరుగుల పండగ.. మహిళల ఆరోగ్యం, ముందస్తు గుర్తింపుపై చైతన్యం
- 21కే హాఫ్ మారథాన్‌కు పలు దేశాల నుంచి రన్నర్లు.. రూ.75 లక్షల నగదు బహుమతులు
- ప్రముఖులు, క్రీడాకారులు, సినీ తారలతో ఉత్సాహభరితంగా మూడో ఎడిషన్

2లో



## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం రాహుల్ గాంధీ వెనక్కి తగ్గరు



రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:** కేంద్ర ఎన్నికల సంఘానికి మద్దతుగా బీజేపీ వకాల్తా పుచ్చుకుని మాట్లాడడం కాదు. ఎన్నికల సంఘం బీజేపీ అనుబంధ సంస్థ కాదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

2లో

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలి

### -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




2లో

## ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:** ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యూఎల్సీ దరఖాస్తులకు మోక్షం లభించిందని మంత్రి పేర్కొన్నారు. యూఎల్సీ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న యూఎల్సీ కేసులను పరిశీలించి క్రమబద్ధీకరించాలని మంత్రి అధికారాలకు ఆదేశాలుజారీ చేశారు. దాని అనుగుణంగా జీవో 455, 456, 747, 92 కింద పెండింగ్ దరఖాస్తులపై తాజా ఉత్తర్వులు జారీ చేసింది. యూఎల్సీ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం సుగమమైంది. అర్హత ఉన్న కేసుల్లో నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించింది. 2016లో గత ప్రభుత్వం యూఎల్సీ భూములపై జీవో జారీ చేసినా అమలు నోచుకోలేదు. 22–ూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు.

2లో

## సర్ పేదలు ఇబ్బందులు పడుతున్నారు

### హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:** సర్ ప్రక్రియపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల దేశంలోని పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డాక్యుమెంట్ల కోసం తిరుగుతూ వారి ఆత్మగౌరవం మంటగలుస్తోందని ఆరోపించారు.

2లో

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం సెప్టెంబర్ 28,2026
www.trinetnews.com

# హుస్సేన్‌సాగర్ తీరాన 35 వేల మందితో 'పింక్ పవర్ రన్ 3.0'

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:**
రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన.. ముందస్తు గుర్తింపు ప్రాధాన్యంపై చైతన్యం.. మహిళల ఆరోగ్య సంరక్షణ, సాధికారతకు మద్దతుగా హైదరాబాద్ పరుగులు తీసింది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్), సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన పింక్ పవర్ రన్ 3.0' కు ఆదివారం అపూర్వ స్పందన లభించింది. హుస్సేన్‌సాగర్ తీరంలోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన ఈ మెగా కమ్యూనిటీ రన్‌లో దాదాపు 35 వేల మందికి పైగా  పాల్గొన్నారు. తెల్లవారుజామునే నెక్లెస్‌రోడ్ పరిసరాలు రన్నర్లతో కిక్కిరిశాయి. ఆరోగ్యం, ఫిట్‌నెస్, ముందస్తు వైద్య పరీక్షలు, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం.. హైదరాబాద్‌లో అతిపెద్ద కమ్యూనిటీ ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది.

### నాలుగు విభాగాల్లో పరుగులు

పింక్ పవర్ రన్‌లో నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 3 కిలోమీటర్ల పరుగులు నిర్వహించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వారు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఐదేళ్ల చిన్నారులతో పాటు 80 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం స్ఫూర్తిని చాటారు.

### అంతర్జాతీయ రన్నర్లతో హాఫ్ మారథాన్

21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో స్పందన లభించింది. అమెరికా, ఇంగ్లాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇథియోపియా, ఉగాండా, శ్రీలంక, ఐస్‌లాండ్, టాంజానియా, బోట్స్వానా, కెన్యా, కెనడా తదితర దేశాల నుంచి రన్నర్లు పాల్గొన్నారు. దేశ, విదేశాలకు చెందిన రన్నర్లతో నెక్లెస్‌రోడ్డుపై అంతర్జాతీయ క్రీడా వాతావరణం నెలకొంది.

### ప్రముఖుల జెండా ఊపి ప్రారంభం

పింక్ పవర్ రన్‌ను తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, ఎంఈఐఎల్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణారెడ్డి, సుధా రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుధా రెడ్డి, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ (ఈవీ ట్రాన్స్) ఉపాధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు.
సినీ నటుడు సిద్ధు జొన్నలగడ్డ, మాజీ ప్రపంచ సుందరి ఓపల్ సుచేత, భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్, నారాయణ గ్రూప్ విద్యాసంస్థల డైరెక్టర్ పునీత్, అవినాష్ గ్రూప్ సంస్థల చైర్మన్ అవినాష్ తదితరులు పాల్గొని రన్నర్లలో ఉత్సాహం నింపారు.

### రమాబాయి రాక.. స్ఫూర్తిదాయక కథ

పింక్ పవర్ రన్‌లో మహారాష్ట్రకు చెందిన రమాబాయి రణ్‌వీర్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీడ్ జిల్లా అంబాజోగైకి చెందిన 47 ఏళ్ల రమాబాయి.. తన పిల్లల చదువుల కోసం గతంలో చెప్పులు లేకుండా ఐదు కిలోమీటర్లు పరుగెత్తి వార్తల్లో నిలిచారు. ఆమె పింక్ పవర్ రన్‌లో పాల్గొనడం ద్వారా మహిళల పట్టుదల, ఆరోగ్యంపై అవగాహన, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచింది.

### విజేతలకు రూ.75 లక్షల బహుమతులు

వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు నిర్వాహకులు మొత్తం రూ.75 లక్షల విలువైన నగదు బహుమతులు అందించారు. నగదుతోపాటు మెడల్స్, ట్రోఫీలను  నిర్వాహకులు, ముఖ్య అతిధులు అందజేశారు. 21కే హాఫ్ మారథాన్ పురుషుల విభాగంలో సునీల్ కుమార్ ప్రథమ స్థానంలో నిలవగా.. మహిళల విభాగంలో సోనమ్ విజేతగా నిలిచారు. 10కే రన్ పురుషుల విభాగంలో హరీష్ షరీన్ తొలి స్థానాన్ని సాధించగా.. మహిళల విభాగంలో వందన పటేల్ విజేతగా నిలిచారు. 5కే రన్ పురుషుల విభాగంలో లవ్ చౌధరి మొదటి స్థానంలో నిలవగా.. మహిళల విభాగంలో అంజలి విజయం సాధించారు.
ఆరోగ్యంపై చైతన్యం పెరగాలి: సీతక్క
మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,
ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హైదరాబాద్ మొత్తం ఈ కార్యక్రమానికి ఏకమైందని పేర్కొన్నారు. సుధా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పింక్ పవర్ రన్‌లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.

### ఆరోగ్యమే నిజమైన సంపద: పీవీ కృష్ణారెడ్డి

ఎంఈఐఎల్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జీవనశైలి వ్యాధులను నివారించేందుకు రోజువారీ వ్యాయామం ఎంతో అవసరమన్నారు. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్యమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలి నిజమైన సంపద అని పేర్కొన్నారు.

### హైదరాబాద్‌కు ఉత్తమ అనుభవం ఇవ్వాలన్నదే లక్ష్యం: సుధా రెడ్డి

సుధా రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుధా రెడ్డి మాట్లాడుతూ.. పింక్ పవర్ రన్ మూడో ఏడాదికి చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో పెరిగిన తమకు నగరానికి అత్యుత్తమ కార్యక్రమాలను అందించాలన్నదే లక్ష్యమని తెలిపారు. పింక్ పవర్ రన్‌కు తరలివచ్చిన భారీ జనసందోహం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని.. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగిందని చెప్పారు. గణేశ్ నిమజ్జన సందడితోపాటు నగరంలో పింక్ పవర్ రన్ ఉత్సాహం కనిపించిందన్నారు. ఫిట్‌నెస్, ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ఇక్కడి నుంచి తీసుకెళ్లే ఆరోగ్య స్ఫూర్తిని కుటుంబం, స్నేహితులు, సమాజంలోకి తీసుకెళ్లాలని కోరారు. పింక్ పవర్ రన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఒక సెలబ్రిటీనే అని అభివర్ణించారు.

### రెండోసారి పాల్గొన్న ఓపల్ సుచేత

మాజీ ప్రపంచ సుందరి ఓపల్ సుచేత చువాంగ్‌శ్రీ వరుసగా రెండోసారి పింక్ పవర్ రన్‌లో పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం మంచి లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. 10కే, 5కే పరుగులను ప్రారంభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్ అవగాహనపై తాను పనిచేస్తున్నందున ఈ కార్యక్రమం తనకు ప్రత్యేకమైనదని తెలిపారు.

### మహిళల సాధికారతకు వేదిక: విజేందర్ సింగ్

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మాట్లాడుతూ.. మహిళలను ఒకచోట చేర్చి వారికి సాధికారత కల్పించే కార్యక్రమంగా పింక్ పవర్ రన్ నిలుస్తోందన్నారు. సుధా రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు. అద్భుతమైన వాతావరణం కనిపిస్తోందని.. అందరూ పరుగెత్తుతూ, నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### మంచి కారణం కోసం మంచి కార్యక్రమం: సిద్ధు

సినీ నటుడు సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. పింక్ పవర్ రన్ ఎంతో మంచి కారణం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమమన్నారు. ప్రతి ఏడాది సుధా రెడ్డి, పీవీ కృష్ణారెడ్డి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.
రన్నర్లలో ఉత్సాహం నింపిన థమన్ సంగీతం
ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. థమన్ నిర్వహించిన ప్రత్యక్ష సంగీత కార్యక్రమం పింక్ పవర్ రన్‌కు మరింత ఉత్సాహాన్ని జోడించింది. రన్ పూర్తిచేసిన రన్నర్లు సంగీత కార్యక్రమాన్ని ఆస్వాదిస్తూ సందడి చేశారు. ప్రముఖులు సైతం రన్నర్లతో సెల్ఫీలు దిగుతూ వారిని అభినందించారు.

### 10కే పరుగులో లారా విలియమ్స్

హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ స్వయంగా 10కే పరుగులో పాల్గొన్నారు. సుధా రెడ్డి, పీవీ కృష్ణారెడ్డి, ఓపల్ సుచేత తదితరులు 5కే, 10కే పరుగుల్లో పాల్గొని రన్నర్లతో కలిసి పరుగులు తీశారు.

### ప్రతి ఒక్కరిలోనూ ఆరోగ్య స్ఫూర్తి

పింక్ పవర్ రన్ 3.0లో చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, న్యూరోడైవర్జెంట్ వ్యక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతోపాటు ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యాన్ని ప్రజలకు తెలియజేయడంలో ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది.
రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి సందేశాలను సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేయడమే లక్ష్యంగా పింక్ పవర్ రన్ ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు నిర్వాహకులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను

# నేటి తరం ముందుకు తీసుకెళ్లాలి

మొదటిపేజీ తరువాయి

-పాల్గొన్న మంత్రి వివేక్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

**హైదరాబాద్,రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27 :**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం రవీంద్రభారతిలో
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ  ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి  కో- ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ అధ్యక్షతన  ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111 జయంతి  వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్  యాదవ్, మాజీ ఎమ్మెల్యే అనిల్ లు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ..  ప్రజా పాలనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బీసీ సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , దానికి తగ్గట్టుగా మన బీసీ వర్గాలను ఒకటే తాటిపై ఉండి మనకు కావాల్సిన లక్ష్యాలను సాధించుకోవాలన్నారు.
మళ్లీ వచ్చే ఎన్నికల్లో పద్మశాలి కమ్యూనిటీ తరఫున ఐదుగురు ఎమ్మెల్యే లను సాధించుకొని మేము అందరం కలిసికట్టుగా ఉన్నామని నిరూపించాలని
అని మంత్రి పొన్నం అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బీసీల అందరికీ రోల్ మోడల్ కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు . ప్రస్తుతం బీసీ మూమెంట్ ను ముందుకు తీసుకెళ్ళడానికి .. మంత్రి పొన్నం, మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో బీసీల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి తెలంగాణ ఉద్యమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలు, పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని  పేర్కొన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన బీసీలు, అణగారిన వర్గాల హక్కుల కోసం కూడా నిరంతరం పోరాడారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వయస్సును సైతం లెక్కచేయకుండా బాపూజీ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు . తెలంగాణ సాధన కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చేవారని గుర్తుచేశారు. 92 సంవత్సరాల వయస్సులోనూ  సమస్యలపై న్యాయపోరాటం కొనసాగించారని ఆయన పట్టుదల, ధైర్యం అందరికీ ఆదర్శమన్నారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని, తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీలందరూ ఒకే వేదికపైకి వచ్చి ఐక్యంగా ఉద్యమిస్తే తమ సత్తాను నిరూపించుకోవచ్చునని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు చేసి సేవలందించారని, ఆయన సేవా స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాలన్నారు.
కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును  ఒక యూనివర్సిటీకి, హాస్పిటల్ కి ప్రభుత్వం పేరు పెట్టిందని ఆయన ఈ గుర్తు చేశారు.  కార్యక్రమంలో హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడెం వెంకటరమణ, హ్యాండ్లూమ్ వైస్ చైర్మన్ జక్కని అనిత, కార్పొరేషన్ ,మెట్టు సాయి కుమార్ , బీసీ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్  గుంజ రేణుక నారాయణ, కమర్తపు మురళి, అవ్వారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరు 12 నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, పెద్ద రథం, ధ్వజావరోహణం ఉండవు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7 నుంచి 9 గంటల వరకు జరుగుతుంది. గరుడవాహనసేవ రాత్రి 6.30 నుంచి 11.30 గంటల వరకు జరుగుతుంది.
వాహన సేవల వివరాలు..
అక్టోబరు 11- అంకురార్పణం రాత్రి 7 నుంచి 9 గంటల వరకు
అక్టోబరు 12 - బంగారు తిరుచ్చి ఉత్సవం ఉదయం 9 గంటలకు
పెద్దశేష వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 13 - చిన్నశేష వాహనం ఉదయం 8 గంటలకు
హంస వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 14 - సింహ వాహనం  ఉదయం 8 గంటలకు
ముత్యపుపందిరి వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 15 - కల్పవృక్ష వాహనం ఉదయం 8 గంటలకు
సర్వభూపాల వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 16 - మోహినీ అవతారం  ఉదయం 8 గంటలకు
గరుడ వాహనం - సాయంత్రం 6.30 గంటలకు
అక్టోబరు 17 - హనుమంత వాహనం  ఉదయం 8 గంటలకు
పుష్పక విమానం - సాయంత్రం 4 గంటలకు
గజ వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 18 - సూర్యప్రభ వాహనం  ఉదయం 8 గంటలకు
చంద్రప్రభ వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 19 - స్వర్ణరథం ఉదయం 7 గంటలకు
అశ్వ వాహనం - రాత్రి 7 గంటలకు
అక్టోబరు 20 - చక్రస్నానం ఉదయం 6 గంటలకు

# ఉగ్రవాదం ఉన్నంతకాలం.. మా దాడులకు సిద్ధంగా ఉండండి:

మొదటిపేజీ తరువాయి

'ఏదైనా సమస్యను పరిష్కరించడానికి మేము మొదట చర్చలను ఎంచుకుంటాము. అయినప్పటికీ దేశ ప్రజలకు హాని కలిగించే చర్యలు, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహిస్తే ఇక చర్చలకు తావుండదు. భారత ప్రతిస్పందన ఊహించని రీతిలో, నిర్ణయాత్మకంగా ఉంటుంది. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్ర చర్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది' అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

# తెలంగాణలో 2బీ బార్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి



ఈనెల 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మున్సిపాలిటీల్లో గ్రామాల విలీనానికి అనుగుణంగా 2బీ బార్లు ఏర్పాటు చేయనున్నారు. క్యూర్ పరిధిలోని 2బీ బార్లకు ఏడాదికి రూ.44 లక్షలు, నిజామాబాద్ బోధన్ బార్‌కు రూ.42 లక్షలు, మిగిలిన 2బీ బార్‌లకు రూ.30 లక్షలు ఎక్సైజ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం tgbcl.telangana.gov.in వెబ్ సైట్‌ను పరిశీలించాలని ఎక్సైజ్ అధికారులు కోరారు.

## ప్రజల భూ సమస్యల పరిష్కారమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హామీలకు కార్యరూపం
దాల్చింది.  22-ఏ సమస్యలపై ఇప్పటికే మూడు కీలక నిర్ణయాలు తీసుకుంది. పలు జీవోల అనుగుణంగా ఇప్పటికే ఉత్తర్వులు వెలువడ్డాయి.
22-ఏలో ఉన్నా అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి లభించినట్లు అయింది. మిగిలిన 22-ఏ సమస్యలకూ ఫాస్ట్‌ట్రాక్‌లో పరిష్కారం లభించనుంది.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం రాహుల్ గాంధీ వెనక్కి తగ్గరు

మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు హైదరాబాద్ లో ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.సీఈసీని కాపాడటం కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. సీఈసీని సమర్థించడం కాదు. ఆయన నుంచి సమాధానాలు కోరాలని, బీజేపీ నేతలు రాజకీయ వకాల్తా మానుకుని సీఈసీని సమాధానం చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ పోరాటం పదవుల కోసం కాదని , ప్రతి భారతీయుడి ఓటు కోసం అని మంత్రి అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు.
ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించడం దేశంపై దాడి కాదు. రాజ్యాంగ సంస్థల జవాబుదారీతనాన్ని కోరడమే నిజమైన దేశభక్తి అని మంత్రి తెలిపారు. ప్రశ్న అడిగితే కుట్ర..సమాధానం కోరితే దాడి అనడం బీజేపీ విధానం అని మంత్రి వ్యాఖ్యానించారు.
ఇద్దరు ఎన్నికల కమిషనర్లు 14 అభ్యంతరాలు నమోదు చేసినట్లు కథనాలు వచ్చాయని వివరించారు.
అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవమైతే 14 అభ్యంతరాలు ఎందుకు వచ్చాయని ప్రశ్నించారు.
ఫారం--6 మార్పులు, ఓటరు డేటా కేంద్రీకరణపై సీఈసీ వివరణ ఇవ్వాలని మంత్రి డిమాండ్ చేశారు. ఓటర్ల పేర్ల చేర్పులు, తొలగింపులు, అప్పీళ్లపై అభ్యంతరాలకు సమాధానం చెప్పాలన్నారు.
ఓటరు సాఫ్ట్‌వేర్‌లో మార్పులను ఎవరు ఆమోదించారో వెల్లడించాలన్నారు. అన్నీ ఏకగ్రీవమే అనే ఒక్క మాటతో 14 అభ్యంతరాలను చెరిపేయలేరని మంత్రి పేర్కొన్నారు. సుప్రీంకోర్టు పిటిషన్‌లో ఉన్నవి ఆరోపణలు మాత్రమే. ఇంకా నిర్ధారణ కాలేదన్నారు. ఆరోపణలు నిర్ధారణ కాలేదని ప్రజలకు సమాధానం చెప్పకుండా తప్పించుకోలేరని తెలిపారు.
విషయం కోర్టులో ఉన్నా ప్రజల పట్ల సీఈసీ జవాబుదారీతనం కొనసాగుతుందని ఉత్తమ్ స్పష్టం చేశారు.  ఓటరు పేరు కంప్యూటర్‌లో ఒక వరుస కాదు. రాజ్యాంగంలో పౌరుడి స్థానం ఉత్తమ్ అన్నారు.
సాఫ్ట్‌వేర్ తప్పిదంతో ఓటు హక్కు పోతే అది టెక్నికల్ గ్లిచ్ కాదని, ఒక్క అర్హుడి పేరు తొలగినా ప్రజాస్వామ్యంలో ఒక గొంతు మూగబోయినట్లేని ఉత్తమ్ అన్నారు. పేదలు, వలస కార్మికులు, యువత సాంకేతిక లోపాలకు మూల్యం చెల్లించకూడదన్నారు.  పేరు తొలగించిన ప్రతి అర్హుడికీ సులభమైన అప్పీల్ అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత పేరు చేరిస్తే ప్రయోజనం ఏమిటి? అని ఉత్తమ్ ప్రశ్నించారు. సీఈసీని బీజేపీ సమర్థిస్తే సందేహాలు తొలగవన్నారు.సీఈసీ స్వయంగా ఆధారాలతో సమాధానం చెబితేనే ప్రజల విశ్వాసం నిలుస్తుందని
ఉత్తమ్ చెప్పారు. విశ్వసనీయమైన వివరణ ఇవ్వలేకపోతే జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు.
అవసరమైతే సీఈసీని తప్పుకోవాలని కేంద్ర ప్రభుత్వమే కోరాలని మంత్రి సూచించారు.  మా పోరాటం ఒక వ్యక్తిపై కాదు. వ్యవస్థలో పారదర్శకత కోసం అని ఉత్తమ్ స్పష్టం చేశారు.
ఓటును కాపాడితేనే రాజ్యాంగం నిలుస్తుందని ఉత్తమ్ అన్నారు.  రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం రాహుల్ గాంధీ వెనక్కి తగ్గరని ఉత్తమ్ తెలిపారు.
ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలపై కాంగ్రెస్ మౌనంగా ఉండదని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# సర్ పేదలు ఇబ్బందులు పడుతున్నారు

మొదటిపేజీ తరువాయి

ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ,  తాను మొదటి నుంచీ సర్ ను వ్యతిరేకిస్తూనే ఉన్నానని ఒవైసీ స్పష్టం చేశారు. సర్ విషయంలో తీసుకున్న నిర్ణయం సరైనది కాదని తాము భావించినప్పటికీ, సుప్రీంకోర్టు దాన్ని సమర్థించిందని గుర్తుచేశారు. అయితే, ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాలు మెజారిటీ ఓటింగ్ ఆధారంగా జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాలు ఏ రకమైన మెజారిటీతో తీసుకున్నారో దేశానికి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు భిన్నాభిప్రాయాలు సమర్పించారని, మెజారిటీతో నిర్ణయాలు తీసుకోకపోతే వాటి చట్టబద్ధత ఏమవుతుందని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. సర్ కారణంగా దేశంలోని నిరుపేదలు బయటకు చెప్పుకోలేని ఇక్కట్లు పడుతున్నారని అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ ధృవీకరణ పత్రాలు, డాకుమెంట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్రమైన వ్యయప్రయాసలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ భారాన్ని పేదలు ఎలా మోయగలరని, సర్ ను ఎలా ఎదుర్కొంటారో అర్థం కావడం లేదని అన్నారు. తుది సర్ జాబితాలో పేర్లు రాని వారి పరిస్థితి ఏమిటో బీజేపీ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. జాబితాలో పేర్లు గల్లంతైన వారి పిల్లలు, కుమారులు, కుమార్తెలు, మనుమలు తమ పేర్లను ఎలా నమోదు చేసుకోవాలో వివరించాలన్నారు. ఒకవేళ తల్లిదండ్రులు, తాతామామల పేర్లు జాబితాలో లేకపోతే, వారు ఎవరితో తమ వంశపారంపర్య సంబంధాన్ని
సరిపోల్చుకోవాలని కేంద్రాన్ని ఒవైసీ నిలదీశారు.

# 'గేమ్ క్రాఫ్ట్'కు షాక్..

## రూ.442 కోట్ల ఆస్తుల్ని జప్తు చేసిన ఈడీ

మొదటిపేజీ తరువాయి

మనీలాండరింగ్ చట్టం కింద ఆస్తుల్ని అటాచ్ చేస్తున్నట్లు ఆదివారం ఈడీ నోటీసులు పంపింది. ఇప్పటి వరకు గేమ్ క్రాఫ్ట్ సంస్థకు చెందిన రూ.2,800 కోట్లకు పైగా విలువైన ఆస్తుల్ని ఈడీ జప్తు చేసింది.
దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలు.. ప్రారంభించిన అమిత్ షా
గేమ్ క్రాఫ్ట్, రమ్మీ టైమ్ టెక్నాలజీస్ సంస్థలు.. రమ్మీ కల్చర్, రమ్మీ ప్రైమ్, ప్లేషిప్ తదితర మొబైల్ యాప్‌లను అభివృద్ధి చేసి, వాటి ద్వారా ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు ఈడీ ఆరోపిస్తోంది. తద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ వాదన. ఆయా యాప్‌లను వినియోగిస్తున్న వారి సంఖ్య దేశ వ్యాప్తంగా 3 కోట్లకు పైబడే ఉంటుందని చెబుతోంది. ఈ యాప్‌లను వినియోగించి డబ్బు పోగొట్టుకున్న వారిలో ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకకు చెందిన వారు కూడా ఉన్నట్లు తెలిపింది. ఆయా యాప్‌లను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నట్లు వినియోగదారులను గ్రేమ్ క్రాఫ్ట్ నమ్మించిందని, అయితే, వారికి తెలియకుండా ప్రత్యేక అల్గారిథమ్‌తో పని చేసే బాట్‌లను వినియోగించడంతో.. ఆన్‌లైన్ గేమ్స్ ఆడినవారు పెద్ద మొత్తంలో కోల్పోయారని ఈడీ చెబుతోంది. తద్వారా గేమ్ క్రాఫ్ట్, రమ్మీ టైమ్‌కు భారీగా ఆదాయం వచ్చినట్లు ఆరోపించింది.

# నానోమెడిసిన్‌తో వైద్యరంగంలో సరికొత్త విప్లవం

**వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మరింత ఖచ్చితమైన చికిత్స**
**210 పరిశోధన ప్రాజెక్టులకు రూ.174 కోట్ల కేంద్ర సహాయం**
**ఓరల్ ఇన్సులిన్ నానోపార్టికల్స్ నుంచి రొమ్ము క్యాన్సర్ నానోబాట్స్ వరకు పరిశోధనలు**
**కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్**




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 (trinet NEWS): భవిష్యత్తులో ప్రెసిషన్ మెడిసిన్, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన ఆరోగ్య సంరక్షణలో నానోమెడిసిన్ కీలక పాత్ర పోషించనుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. భారతదేశంలో జరుగుతున్న స్వదేశీ పరిశోధనలకు ప్రపంచస్థాయిలో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆన్ నానోమెడిసిన్--2026 ప్రారంభోత్సవంలో ఆయన ప్రసంగించారు. నానోమీటర్ స్థాయిలో పనిచేసే నానోమెడిసిన్ వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో రోగుల జన్యు నిర్మాణం, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పర్యావరణ పరిస్థితుల ఆధారంగా వ్యక్తిగత చికిత్స అందించే విధానం మరింత విస్తరిస్తుందని వివరించారు.

దేశంలో నానోమెడిసిన్ పరిశోధనలను ప్రోత్సహించేందుకు బయోటెక్నాలజీ విభాగం (ఐదీు) 210 పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టులకు రూ.174 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి వెల్లడించారు. టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ, క్యాన్సర్ నానోమెడిసిన్, అంటువ్యాధులు, వ్యాక్సిన్ డెలివరీ, నానో డయాగ్నస్టిక్స్, ఇమేజింగ్, రీజెనరేటివ్ మెడిసిన్, గాయాల చికిత్స తదితర రంగాల్లో పరిశోధనలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ముఖ్యంగా నోటి ద్వారా తీసుకునే ఇన్సులిన్ నానోపార్టికల్స్, రొమ్ము క్యాన్సర్ చికిత్సకు నానోబాట్స్, ప్రెసిషన్ నానో ఇంజెక్షన్, టార్గెటెడ్ బ్రెస్ట్ క్యాన్సర్ నానోమెడిసిన్ వంటి పరిశోధనలు భారత నానోమెడిసిన్ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

కృత్రిమ మేధ (ూ×), నానోటెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతికతలు వైద్యరంగంలో కొత్త అవకాశాలను తెరుస్తున్నప్పటికీ, వైద్యుల క్లినికల్ అనుభవానికి అవి ప్రత్యామ్నాయం కాకూడదని జితేంద్ర సింగ్ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం వైద్యుల నిర్ణయ సామర్థ్యానికి తోడ్పాటుగా ఉండాలన్నారు.

నానోమెడిసిన్ రంగంలో పరిశోధనలతో పాటు స్టార్టప్‌లు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక అభివృద్ధి, నియంత్రణ వ్యవస్థలకు కూడా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఐదీు, ×జవీ=, జణూజూ సంయుక్తంగా రూపొందించిన మార్గదర్శకాల ద్వారా నానో ఫార్మాస్యూటికల్స్ భద్రత, నాణ్యత, ప్రభావాన్ని అంచనా వేసే నియంత్రణ వ్యవస్థను భారత్ ఏర్పాటు చేసిందని వివరించారు.

ఈ సదస్సులో 2 వేల మందికి పైగా శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొంటున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రోజర్ డి. కార్న్‌బర్గ్ మాట్లాడుతూ సరైన చికిత్సను సరైన మోతాదులో, సరైన ప్రదేశానికి, సరైన సమయంలో చేరవేయడంలో నానోమెడిసిన్ కీలకంగా మారనుందని పేర్కొన్నారు.

భారత్‌లో విస్తరిస్తున్న పరిశోధన సామర్థ్యం, ప్రభుత్వ మద్దతు, పరిశ్రమల భాగస్వామ్యంతో భవిష్యత్తు వైద్యరంగానికి అవసరమైన స్వదేశీ నానోమెడిసిన్ పరిష్కారాలను అభివృద్ధి చేసే అవకాశాలు మరింత పెరుగుతున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

# వచ్చే ఏడాది గిన్నిస్ రికార్డు సాధించేలా బతుకమ్మ వేడుకలు

**ఈ ఏడాది తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో, విదేశాల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం**
**తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత**
**రాష్ట్ర కమిటీ, పలు జిల్లాల కమిటీలు, వివిధ దేశాలకు తెలంగాణ జాగృతి అధ్యక్షుల నియామకం**
**తెలంగాణ జాగృతి బతుకమ్మ సంబురాలు పోస్టర్, బతుకమ్మ పాటలు సీడీ ఆవిష్కరణ**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: వచ్చే ఏడాది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించేలా బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఆదివారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు పోస్టర్, తెలంగాణ జాగృతి రూపొందించిన బతుకమ్మ పాటల సీడిని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వాలు గిన్నిస్ రికార్డు సాధించేలా బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ప్రయత్నించినా అవి సఫలం కాలేదన్నారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో, విదేశాల్లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే ఏడాది బతుకమ్మ ఔన్నత్యాన్ని చాటేలా రెండున్నర లక్షల మందితో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని.. ఇందుకోసం గ్రామ గ్రామ బతుకమ్మ కమిటీలు, కోలాటం కమిటీలు వేస్తామన్నారు. బుర్జ్ ఖలీఫాతో సహా ప్రపంచానికి బతుకమ్మ వైభవాన్ని చాటిన స్వచ్ఛంద సంస్థగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ బతుకమ్మ విజయవంతం చేస్తామన్నారు. ఈ ఏడాది జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ సంబురాల్లో తెలంగాణలోని మహిళలంతా పాల్గొనాలని కోరారు. చప్పట్ల పాటలు, సాంప్రదాయ బతుకమ్మ పాటలను భావి తరాలకు అందించేందుకే చప్పట్ల పాటలతో సీడి రూపొందించామన్నారు.

**గిన్నిస్ రికార్డ్ సాధిస్తాం -- మాధవి**

వచ్చే ఏడాది రెండున్నర లక్షల మందితో బతుకమ్మ నిర్వహించి గిన్నిస్ రికార్డ్ సాధిస్తామని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి తెలిపారు. ఈ ఏడాది జాగృతి ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు.. జాగృతి నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనాలని కోరారు. ఇప్పటికే యూట్యూబ్ లో చప్పట్ల, సాంప్రదాయ బతుకమ్మ పాటలను అప్ లోడ్ చేశామని ఆమె చెప్పారు.

**సాంస్కృతిక వికాసం.. మహిళా సాధికారతే తెలంగాణ జాగృతి లక్ష్యం**

తెలంగాణ ఉద్యమకాలం నుంచి ఈ గడ్డ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ ఇక ముందు అంతకన్నా ఉత్సాహంగా పని చేయనుంది. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత జాగృతి రాష్ట్ర అధ్యక్షులుగా మారిపెల్లి మాధవిని నియమించారు. తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ పూర్తి స్థాయిలో తెలంగాణ సమాజం కోసం చేసేలా సంస్థను మరింత బలోపేతం చేయాలని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత నిర్ణయించారు. సాంస్కృతిక వికాసంతో మహిళా సాధికారత, సమాజంలోని అసమానతలు రూపుమాపేలా జాగృతి మరింత విస్తృతంగా పని చేయనుందని కవిత ప్రకటించారు. ఈ క్రమంలోని రాష్ట్రంలోని పలు జిల్లాలు, వివిధ దేశాలకు కమిటీలను ప్రకటించారు. మిగిలిన జిల్లాల కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

# 28న పశుధన బీమా పోర్టల్ ప్రారంభం

**కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరణ**
**తెలుగు సహా 11 ప్రాంతీయ భాషల్లో డిజిటల్ బీమా సేవలు**
**పాలసీల జారీ నుంచి క్లెయిమ్‌ల పరిష్కారం వరకు ఒకే వేదిక**
**పశుపోషకులకు మరింత పారదర్శకంగా, సులభంగా సేవలు**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 (trinet NEWS): దేశవ్యాప్తంగా పశుపోషకులకు బీమా సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం లిపశుధన బీమా పోర్టల్ (ాఅఙవర్శీఎ౧ ×అంబతీుఅఎవ ాశీత్మీుశ్రీ)లిను సెప్టెంబర్ 28న న్యూఢిల్లీలో ప్రారంభించనుంది. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమలతో పాటు పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ ఈ పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.కేంద్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ (ణూాఎణ) రూపొందించిన ఈ పోర్టల్ దేశంలో పశుధన బీమా సేవల డిజిటలైజేషన్‌లో కీలక ముందడుగుగా నిలవనుంది.పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ అమలు చేస్తున్న పశుధన బీమా పథకం కింద బీమా చేసిన పశువులకు సంబంధించిన సేవలను ఒకే డిజిటల్ వేదికపై అందించనున్నారు. బీమా పాలసీల జారీ, క్లెయిమ్‌ల ప్రాసెసింగ్, పర్యవేక్షణ, నివేదికల నిర్వహణ తదితర ప్రక్రియలను ఈ పోర్టల్ ద్వారా సులభతరం చేయనున్నారు.

**11 ప్రాంతీయ భాషల్లో సేవలు**

పశుపోషకులకు మరింత చేరువయ్యేలా హిందీ, ఇంగ్లీష్‌తో పాటు 11 ప్రాంతీయ భాషల్లో ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. రైతులు తమకు పరిచయమైన భాషలోనే బీమాకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడంతో పాటు సేవలను పొందేందుకు ఇది ఉపయోగపడనుంది.

పశుధన బీమా సేవల్లో పారదర్శకత, సామర్థ్యం, సులభతరమైన అందుబాటును పెంచడంతో పాటు సాంకేతిక ఆధారిత సేవలను విస్తరించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పశువులకు ఎదురయ్యే నష్టాల నుంచి పశుపోషకులకు ఆర్థిక రక్షణ కల్పించడం ద్వారా వారి జీవనోపాధికి భరోసా కల్పించేందుకు ఈ వ్యవస్థ దోహదపడనుంది.

అలాగే బీమా కార్యక్రమాల అమలులో వివిధ విభాగాల మధ్య మెరుగైన సమన్వయం, రియల్ టైమ్ పర్యవేక్షణ, డేటా ఆధారిత నిర్వహణకు ఈ పోర్టల్ అవకాశం కల్పించనుంది. తద్వారా దేశవ్యాప్తంగా పశుధన బీమా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు వీలవుతుందని అధికారులు పేర్కొన్నారు.

పశుధన బీమా ప్రక్రియలను సరళీకరించడం, సంస్థాగత సామర్థ్యాన్ని పెంచడం, సాంకేతిక ఆధారిత సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయడంలో ఈ పోర్టల్ కీలక ముందడుగుగా నిలవనుంది.

# జేపల్లి ఫార్మర్ అడ్వైజర్ కమిటీ సభ్యురాలిగా కవిత నియామకం



ట్రైనెట్ న్యూస్, నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 27 : రైతుల సమస్యల పరిష్కారానికి, వ్యవ సాయ రంగ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని చారకొండ మండలం జేపల్లి గ్రామపంచాయతీ ఫార్మర్ అడ్వైజర్ కమి టీ సభ్యురాలు కొర్రావత్ కవిత తెలిపా రు. నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మం డలం జేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని నెమలిగుట్ట తాండకు చెందిన కొర్రావ త్ కవిత ఇటీవల జేపల్లి ఫార్మర్ అడ్వైజ ర్ కమిటీ సభ్యురాలుగా నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆదివారం కొర్రావత్ కవిత మాట్లాడుతూ..తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ని జాయితీగా నిర్వర్తిస్తూ కమిటీ లక్ష్యాల సాధనకు కృషి చేస్తానని కవిత తెలిపా రు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్టీ పెద్దలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. తనకు లభించిన పదవి బాధ్యత ను మరింత పెంచిందని, అప్పగించిన బాధ్య తలను సమర్థవంతంగా నిర్వ ర్తిస్తానని ఆమె పేర్కొన్నారు.

# పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**పద్మశాలి జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు**




యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘ భవనంలో సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు పొదుగు వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు . పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొదుగు వెంకటేశం సంఘ భవన ఆవరణలో సహకార పతాకాన్ని ఆవిష్కరించారు . పద్మశాలి జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించారు . చేనేత సంఘ సభ్యులు వారి సమస్యలను మహాసభ దృష్టికి తీసుకొని వచ్చారు . ఈ సందర్భంగా చేనేత సంఘం అధ్యక్షులు పొదుగు వెంకటేశం మాట్లాడుతూ ఐకమత్యంతో మన సంఘాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు . ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల సహకారంతో అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పాలక వర్గ సభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు . ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారత రత్న ఇవ్వాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు . సమావేశం అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు సంఘ ఆవరణలో శ్రమదానం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , సంఘం డైరెక్టర్లు వట్నాల వెంకటేష్ , జంజీరాల సోమయ్య , గుర్రం మల్లేష్ , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ , మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు కస్తూరి ప్రభాకర్ , మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , మాజీ డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , రాపోలు స్వామి , చేనేత నాయకులు ఏలే విశ్వనాథం , గుర్రం నర్సయ్య , గుర్రం నారాయణ , సాయిని వెంకటేష్ , కందగట్ల వెంకయ్య , గుర్రం సంతోష్ , పొదుగు సత్యనారాయణ , గుర్రం సురేష్ , గుర్రం భిక్షపతి , గుర్రం చైతన్య , ఏలూరి లక్ష్మయ్య , కస్తూరి సంజీవ , కస్తూరి సత్యనారాయణ , సాయిని సురేష్ , అకౌంటెంట్ వళ్ళందాస్ రమేష్, తదితరులు పాల్గొన్నారు .



# బీసీ కులగణనపై అక్టోబర్ 8న ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం

**ఓబీసీ కాలం చేర్చే వరకు తక్షణమే జనగణన ప్రక్రియను ఆపివేయాలి**
**ఓబీసీ కాలంపై మాట్లాడని రాజకీయ పార్టీలను వచ్చే ఎన్నికల్లో భూస్థాపితం చేస్తాం**
**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: జాతి జనగణనలో ఎస్సీ ఎస్టీ కాలమ్ తోపాటు ఓబీసీ కాలమ్ చేర్చాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల అక్టోబర్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ లో జాతీయస్థాయిలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు . బీసీ కులాల లెక్కలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీని నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుందని, ఈ మోసాన్ని ఎండగట్టి కేంద్ర ప్రభుత్వం0 పై ఒత్తిడి పెంచాల్సిన రాజకీయ పార్టీలు ఓబీసీ కాలమ్ పై మాట్లాడకుండా మౌనం వహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. జనగణన పై జాతీయస్థాయిలో అఖిలపక్ష పార్టీలు సామాజిక నిపుణులు మేధావులతో సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వ వైపు నుండి కనీస స్పందన లేదని, అందుకే బీసీ సంఘాలుగా తామే అఖిలపక్ష పార్టీలు సామాజిక నిపుణులు మేధావులతో అక్టోబర్ 8న ఢిల్లీలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. బీసీలపై కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన ప్రక్రియను ఆపివేయాలని, ఆగస్టు 14వ తేదీన కేంద్ర ప్రభుత్వం 40 ప్రశ్నలతో ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు జాతీయస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలి

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**-పాల్గొన్న మంత్రి వివేక్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ




సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం రవీంద్రభారతిలో వెనుకబడిన తరగతుల ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి కో- ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111 జయంతి వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే అనిల్ లు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ, ప్రజా పాలనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బీసీ సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , దానికి తగ్గట్టుగా మన బీసీ వర్గాలను ఒకటే తాటిపై ఉండి మనకు కావాల్సిన లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో పద్మశాలి కమ్యూనిటీ తరపున ఐదుగురు ఎమ్మెల్యే లను సాధించుకొని మేము అందరం కలిసికట్టుగా ఉన్నామని నిరూపించాలని
అని మంత్రి పొన్నం అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బీసీల అందరికీ రోల్ మోడల్ కొండా లక్ష్మణ్ బాపూజీ అని ,
ప్రస్తుతం బీసీ మూమెంట్ ను ముందుకు తీసుకెళ్ళడానికి .. మంత్రి పొన్నం, మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ఒక యూనివర్సిటీ కి, హాస్పిటల్ కి ప్రభుత్వం పేరు పెట్టిందని ఆయన గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడెం వెంకటరమణ, హ్యాండ్లూమ్ వైస్ చైర్మన్ జక్కని అనిత, కార్పొరేషన్ ,మెట్టు సాయి కుమార్ , బీసీ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణ, కమర్తపు మురళి, అవ్వారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**•111వ జయంతి సందర్భంగా ఘన నివాళులు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న పద్మశాలి కుల బాంధవులు**

సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:
తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మశాలి సమాజ ప్రముఖుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ములుగు జిల్లా కేంద్రంతో పాటు ఏటూరునాగారంలో పద్మశాలి కుల బాంధవులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ములుగు జిల్లా సంక్షేమ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకున్నారు. బాపూజీ ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఏటూరునాగారంలో ప్రత్యేక కార్యక్రమాలు



ఏటూరునాగారం మండల కేంద్రంలోని పద్మశాలి వీధిలో మండల ప్రధాన కార్యదర్శి లోటపేటల రాజేష్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే సిద్ధార్థ ఫంక్షన్ హాల్‌లో పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో 111వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

కార్యక్రమాల్లో కుల బాంధవులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ముఖ్యంగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశీస్సులు పద్మశాలి కుల బాంధవులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

కార్యక్రమాల్లో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్ప



అశోక్, లోటపేటల రాజేష్, కందకట్ల రమేష్, నామాని శంకర్, శ్రీను, భవానీ శంకర్, శేషి, రామ్మూర్తి, సత్యం, గోవర్ధన్, లలిత, రాధ, లక్ష్మి, కల్పన, సరిత, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డి.పి. జనార్ధన్, జిల్లా కన్వీనర్ గుర్రపు శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్వరపు వేణుగోపాల్, చేనేత సహకార సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు కందగట్ల సారయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బాసని రామూర్తి, ముంజాల బిక్షపతి, స్వాతంత్ర్య సమరయోధుడు చిందం రాయమల్లు, బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయం

**•కొండా లక్ష్మణ్ బాపూజి 111వ జయంతి సందర్భంగా ఆదివారం రవీంద్ర భారతిలోని ఘనంగా ఆయనా జయంతి వేడుకలు నిర్వహించారు.**

సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు, కొండా లక్ష్మణ్ బాపూజి కమిటి కన్వీనర్ డాక్టర్ చిక్క దేవదాసు, బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని అయినా చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ చిక్క దేవదాసు



మాట్లాడుతూ..తెలంగాణ సమాజం కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాజ అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్ జివిఎస్ కల్లేపల్లి రాజు. బీసీ రాజాధికార అధ్యక్షులు దాసు సురేష్ టి పి ఎస్ ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు. డబ్ల్యూ డబ్ల్యూ టి సామాజిక అధ్యక్షురాలు.రూప సదాశివ్ గుంటకల్. తెలంగాణ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ అంబటి శ్రీనివాస్, మంద మురళి, వల్లపు కృష్ణమూర్తి చింతకింది మల్లేష్, మర్పల్లి రవి, ఒగ్గు శ్రీధర్, ఆమంచ రామకృష్ణ అంకం భరత్ మంద ఈశ్వర్ గబ్బెట రాజు ఆమంచ శంకర్, దాస రాజేశ్వర్ బొమ్మ నరేందర్, బొమ్మ శ్రీధర్ బింగి నరసింహ, పెండం మనోహర్, ఇప్పరపల్లి ఆడెపు శ్రీరాములు, బొడ్డు సంతోష్, వల్లపు మురళి కారం పూరి గణేష్, ఆమంచ మార్కండేయ అలగంటి తిరుపతి, చలవేరి రామకృష్ణ వెల్దండ రాము స్వర్గం బాబురావు తౌటం సతీష్ దిండిగళ్ళ శ్రీకాంత్ తిరుమల రవి చింతకింది సాయి కిరణ్ తిరుమల సంతోష్ కర్నాటి ఆనంద్ కుమార్ ఆనందస్ జక్క శ్రీహరి కరుణాకర్ తడక వినోద్ కుమార్ భోగ సంజీవ్ కుమార్ శ్యామల శివకుమార్ పులి శివ శ్రీరామదాసు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఎంపీ పోరిక బలరాం నాయక్, ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

**•521 మందికి వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ**

సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:
మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో చిన్నబోయినపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో సమన్వయంతో ఏయిమ్స్ బీబీనగర్, ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, ఐటీడీఏ పరిధిలోని వైద్య బృందాల సహకారంతో శిబిరం నిర్వహించారు.

ఈ శిబిరంలో 521 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసీజీ, స్కానింగ్, వివిధ ల్యాబొరేటరీ పరీక్షలతో పాటు మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు మామోగ్రామ్ వంటి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు.



దంత, కంటి, ఎముకలు, చిన్నపిల్లల వైద్యం, చర్మవ్యాధులు, ఈఎన్‌టీ తదితర విభాగాలకు చెందిన వైద్య నిపుణులు ప్రజలకు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి తదుపరి పరీక్షలు, చికిత్సకు సంబంధించిన సూచనలు అందించారు.

ఈ సందర్భంగా ఎంపీ పోరిక బలరాం నాయక్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో శిబిరంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య బృందాలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య ఆహారం, వ్యాయామం, యోగా వంటి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని వైద్య నిపుణులు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో ఏయిమ్స్ బీబీనగర్, ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ క్రాంతి కుమార్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో ఆరు నెలల బాబు మృతి

**వెంగళపూర్‌లో విషాదం**



సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:
ములుగు జిల్లా తాడ్వాయి మండలం వెంగళపూర్‌లో పాము కాటుతో ఆరు నెలల బాబు మృతి చెందిన విషాద సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.

తెలిసిన వివరాల ప్రకారం.. వెంగళపూర్‌కు చెందిన ఈక తిరుపతి, స్వప్న దంపతుల ఆరు నెలల బాబు ఇంట్లో మంచంపై నిద్రిస్తున్నాడు. ఎలుక కోసం వచ్చిన పాము మంచంపైకి ఎక్కడంతో నిద్రిస్తున్న బాబును కాటేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పాము కాటుతో బాబు అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రులు వెంటనే గుర్తించి 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే బాబు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఈ ఘటనతో వెంగళపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ గడ్డం నాగభూషణం మృతిచెందిన బాబు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఏటూరునాగారంలో అదనపు కోర్టు ఏర్పాటు చేయాలి

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబుకు న్యాయవాదుల వినతి**

సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:
ములుగు జిల్లాకు జి.ఓ.ఎం.ఎస్. నం.59 ద్వారా మంజూరైన నూతన అదనపు జూనియర్ సివిల్ జడ్జి--కమ్ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ములుగు జిల్లా న్యాయవాదులు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి



లక్ష్మణ్ బాబుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట, తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల ప్రజలు న్యాయ సేవల కోసం జిల్లా కేంద్రం ములుగుకు సుమారు 60 నుంచి 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించాల్సి వస్తోందన్నారు. దీంతో కక్షిదారులు, సాక్షులు, మహిళలు, వృద్ధులు, మారుమూల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

**ఆరు మండలాలకు అనుకూల కేంద్రం**

ఏటూరునాగారం ఆరు మండలాలకు భౌగోళికంగా అనుకూలమైన కేంద్రంగా ఉందని న్యాయవాదులు పేర్కొన్నారు. ఇక్కడ కోర్టు ఏర్పాటు చేస్తే ఆయా మండలాల ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ అవుతాయని తెలిపారు. అలాగే ఏటూరునాగారం పోలీస్ డివిజన్ పరిధిలో కోర్టు ఉండటం వల్ల పోలీసు అధికారులు, దర్యాప్తు సిబ్బంది, సాక్షులు కోర్టు వ్యవహారాలకు హాజరు కావడం సులభతరం అవుతుందని వివరించారు. ములుగు జిల్లాకు మంజూరైన నూతన కోర్టును ఏటూరునాగారంలో ఏర్పాటు చేసేలా ప్రభుత్వ, న్యాయశాఖ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి కృషి చేయాలని లక్ష్మణ్ బాబును న్యాయవాదులు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో న్యాయవాదులు కర్నె ప్రణయ్ ప్రసాద్, ఏలూరి రవి ప్రసాద్‌రెడ్డి, నారపోగు రాంబాబు, బి.ఎన్. పూర్ణచంద్రరావు, పూజారి రవికుమార్, నారా దిలీప్, సుధర్శనం, పర్వతాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# "స్వేచ్ఛ" ... మంచిదా చెడ్డదా..... పార్ట్.. 2

ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం....



కొన్నిచోట్ల స్వేచ్ఛ అన్నది వ్యతిరేకమైన ఫలితాలను కూడా ఇస్తుంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏది మంచి, ఏది చెడు అన్న విషయం మీద బాగా ఆలోచిస్తారు. పరిస్థితులను బట్టి వారి పిల్లలు ఏం చదవాలో నిర్ణయిస్తారు. "ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్లు"తెలిసి తెలియని వయసులో ఉండే విద్యార్థికి కొన్ని విషయాలు ముందుగా తెలియాలి. ముందు తాను చదవగలనా లేనా అన్నది ఆలోచించాలి. కేవలం ఇష్టముంటే మాత్రం చాలదు. తానేంటో తన కెపాసిటీ ఎంతో తెలుసుకొని దాని ప్రకారం తను చదవబోయేదాన్ని నిర్ణయించుకోవాలి. యువతకు సాధారణంగా ఉడుకు రక్తం. ప్రతి దానికి ఆవేశం పనికిరాదు. వయసు ధైర్యం మాత్రమే ఉంటే సరిపోదు. యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం కూడా కావాలి.ఆ జ్ఞానం అనుభవంతో కూడా వస్తుంది. దానికి పెద్దవారి ఇంగితం కూడా కావాలి. అందుకనే అన్ని నిర్ణయాలు తామే స్వతంత్రంగా తీసుకోకుండా పెద్దవారితో కూడా ఆలోచించి అప్పుడు నిర్ణయం తీసుకోవాలి. ఎటువంటి హద్దులు లేనప్పుడు ఒక్కోసారి యువత వ్యసనాలకు బానిసై ,తప్పుడు మార్గాల్లో ప్రయాణం చేసే అవకాశం కూడా ఉంటుంది.

స్వేచ్ఛ అనేది ఎంత మంచిదో హద్దులు లేకపోతే ప్రమాదకరంగా మారే అవకాశం కూడా ఉంటుంది. సమాజంలో ప్రతి వ్యక్తి నా ఇష్టం వచ్చినట్లు నేను ఉంటాను అంటే వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. వ్యక్తిగత క్రమశిక్షణ లోపిస్తుంది. వారి విపరీత ధోరణి సామాజిక శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడే పరిస్థితులకు దారితీస్తుంది.

అంతేకాదు స్వేచ్ఛగా వ్యవహరించాలి అనే వ్యక్తికి అతివాగుడు ధోరణి ఉంటే ,కులపరమైన ,మతపరమైన ఘర్షణలకు కూడా రెచ్చిపోయి దారి తీసే అవకాశం కూడా ఉంటుంది. నా ఇష్టం వచ్చినట్లు నేనుంటాను అనే ధోరణి పెరిగితే ట్రాఫిక్ రూల్స్ ఉండవు, ప్రమాదాలు పెరుగుతాయి. అదుపు ఆజ్ఞలు లేని స్వేచ్ఛ సమాజాన్ని అడవిలో మారుస్తుంది. బలహీనులను బలవంతులు హింసించే అవకాశం ఇస్తుంది చట్టం న్యాయం అన్నవి మచ్చుకైనా కానరావు.

స్వేచ్ఛను మనం పరిమితంగానే వాడుకోవాలి. కోరికలను కూడా పరిమితం చేసుకోవటం అనేది చాలా ముఖ్యం. అంతేకాదు ప్రతిదానికి మన చుట్టూ ఉన్న వాటిపై ఆధారపడటం కూడా సరైనది కాదు. మన ప్రతి చర్యకు నిర్ణయానికి బాధ్యత కూడా వహించాల్సి ఉంటుంది. అంతేకాదు అహంకారం ఈర్ష్య అన్న వాటిని అధిగమించటం కూడా అవసరం.

అందుకే స్వేచ్ఛ కావాలి కానీ దానికి హద్దులు కూడా కావాలి. మితిమించిన స్వేచ్ఛ పనికిరాదు.

శుభోదయం ...శశిబాల

# ఉద్యమకారుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం: ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా, సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:
యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బీర్ల అయిలయ్య తెలంగాణ ఉద్యమ చరిత్రను, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు తమ జీవితాలను, సమయాన్ని, శక్తిని ధారపోశారని పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ప్రతి ఒక్క ఉద్యమకారుడి సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీర్ల అయిలయ్య అన్నారు.






# శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం , బీసీ వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణం పోయే వరకు పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారికి భారత రత్న ఇవ్వాలని వారి జయంతి సందర్భంగా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశామని అన్నారు . చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి,గ్రామ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ , మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ , పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్ , ఉపాధ్యక్షులు గర్దాస్ లింగయ్య , ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ , డాక్టర్ రచ్చ లేనిన్ , నోముల యాదగిరి , బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ , బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి , చేనేత నాయకులు,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు .





# మనం మారగలం - మనమే మార్చగలం

**- దోపిడీ రహిత సమాజ నిర్మాణమే కమ్యూనిస్ట్ కర్తవ్యం**
**- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: దోపిడీ, అణచివేత, పీడన, ప్రకృతి విధ్వంసం లేని వర్గరహిత సమాజం నిర్మించడమే కమ్యూనిస్ట్ కర్తవ్యమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన మంచి కమ్యూనిస్ట్ ఎలా ఉండాలి? అనే అంశంపై పల్లా కొండలరావు ఉపన్యసించారు. సమాజంలో మార్పు అనివార్యంగా ఉంటుందని తెలిపారు. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిపై పోరాటం చేస్తాడన్నారు. ఈ సందర్భంగా చారిత్రక పరిణామ క్రమంలో నిర్దిష్ట దశలో మానవ సంబంధాల్లో వర్గాలు ఏర్పడి వర్గపోరాటాలు జరుగుతున్నాయన్నారు. ఉత్పత్తి క్రమంలో దోపిడీ జరగడానికి ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం ఎవరిది అనేది కీలకమైన అంశం అన్నారు. ఉత్పత్తి సాధనాలపై సమిష్టి హక్కు ఉంటే ప్రణాళికా బద్ధమైన




సంపద సృష్టి, పంపిణీలో అసమానతలు లేకుండా అందరికీ పని అందరికీ విశ్రాంతి సాధ్యమేనన్నారు. ఇది సాధ్యం చేయాలంటే సుదీర్ఘ వర్గపోరాటానికి నాయకత్వం వహించే కమ్యూనిస్ట్ లు స్వయం సాధనతో మేధోశ్రమతో కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని ఆకళింపు చేసుకుని దానిని మెళుకువగా కార్యాచరణలో అన్వేషించాలని తెలిపారు. అన్యవర్గ ధోరణులు వదిలించుకోవడానికి కమ్యూనిస్ట్ సిగ్గు పడాల్సిన పని లేదని అది నిత్య కర్తవ్యంగా పెట్టుకుని తాను మారుతూ ప్రజల్లో మార్పు కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. మనం మారగలం మనమే మార్చగలం అన్నది నమ్మకం కలగాలంటే మార్క్సిస్ట్ శాస్త్రీయ సిద్ధాంతాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. బూర్జువా విప్లవంలో విజయోన్మాదం తలకెక్కడం దోపిడీ కొత్త రూపంలో కొనసాగడం చూస్తుంటామని ఆ ధోరణులు చొరబడకుండా కమ్యూనిస్ట్ విప్లవం జయప్రదం అయిన తర్వాత కూడా సమిష్టి కృషి జరగాలన్నారు. వర్గపోరాటం, కమ్యూనిస్ట్ ప్రణాళిక, నిర్మాణంలపై సైద్ధాంతిక అవగాహన పెంచుకుని స్వయం సాధనతో రాటుదేలడమే మంచి కమ్యూనిస్ట్ లక్షణం అన్నారు. నిరంతర పోరాటంలో వ్యక్తిగత జీవితంలో, విప్లవోద్యమ భాగ స్వామ్యంలో ఆచరణ ఆధారంగా తనను తాను మెరుగు పరచుకోవాలన్నారు. ఈ స్టడీ సర్కిల్ లో దొండపాటి నాగేశ్వరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, కూచిపూడి మురళి, దొండపాటి సత్యనారాయణ, కంసాని సూర్యప్రకాష్ రావు, గద్దె రామారావు, కొమ్మినేని సీతారాములు, రచ్చ శివ, చామర్తి వెంకటేశ్వర్లు, పొన్నం రామకృష్ణ, పొన్నశీ ఉపేందర్, కొండేటి అప్పారావు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కుషాయిగూడ డిపో










ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

టీజీఎస్ఆర్టిసి కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో వారాంతాల్లో ప్రత్యేక టూర్ ప్యాకేజీలలో భాగంగా వచ్చేనెల 1వ తేదీ గురువారం రోజున గానుగాపూర్ యాత్ర, 2వ తేదీ శుక్రవారం రోజున భద్రాచలం మరియు జోగులాంబ యాత్రల కై ప్రత్యేక బస్సులు వెళుతున్నట్టు డిపో మేనేజర్ వి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 3 రోజుల గానుగాపూర్ యాత్రలో గానుగాపూర్, పండరీపూర్, తుల్జాపూర్, కోలాపూర్ పుణ్యక్షేత్రాల దర్శనం సూపర్ లగ్జరీ బస్సుతో ఉంటుందన్నారు టికెట్ ధర ఒక్కరికి ?3500. అలాగే 2 రోజుల భద్రాచలం మరియు 3 రోజుల జోగులాంబ టూర్ ప్యాకేజీలలో పలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల దర్శనం మెట్రో డీలక్స్ బస్సుతో ఉంటుందన్నారు. టికెట్ ధర ప్రతి ఒక్కరికి ?2000. భోజన వసతి ఖర్చులు ప్రయాణికులవే. ప్రయాణికులు భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు ముందస్తు రిజర్వేషన్ కై 9603549388 సంప్రదించగలరని కోరారు.

డిపో మేనేజర్
కుషాయిగూడ డిపో

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి వేడుకలు,

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రివర్యులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ, జయంతి వేడుకలను భీమారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను ఘనంగా స్మరించుకొని పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకుడు సిరిపురం మధుకర్, మాట్లాడుతూ నిజం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, ప్రత్యేక తెలంగాణ



రాష్ట్ర ఏర్పాటుకై 1969 వ సంవత్సరంలోనే మంత్రి పదవికి రాజీనామా చేసి, తెలంగాణ వాదాన్ని భారత దేశవ్యాప్తంగా తీసుకువెళ్లిన మహా నాయకుడు అని, జీవితాంతం తెలంగాణ ఏర్పాటు కోసమై కృషిచేసిన మహానీయుడని, వారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషదగ్గ విషయమని అన్నారు, ఈ కార్యక్రమంలో గుడిమల్ల నరహరి, అలకాటి తిరుపతి, బండి శ్రీరాములు, మచ్చ రమేష్, బండి సాయి కృష్ణ, రామల్ల గణేష్, వేముల సాయి కృష్ణ, కొక్కుల రాము, కొక్కుల శేఖర్, రామళ్ల రాజ్ కుమార్, మచ్చ సురేష్, బరిబద్దల నరేష్, రా మల్ల శంకర్, మచ్చ తిరుపతి, బాసాని కొమురయ్య, గుడిమల్ల రవీందర్, చిప్ప సంతోష్, పాల్గొన్నారు

# కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహారాలపై నిరసన కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన

**•తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు నమస్కారం.... కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహారాలపై నిరసన కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్ గారు.....మండలంలోని అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు , సీనియర్ నాయకులు. ూజ. ూ సెల్ అధ్యక్షులు మరియు మహిళా సోదరీమణులు పాల్గొని విజయవంతం చేయగలరు....తేదీ:- 28.09.2026 సోమవారం రోజున......సమయం ఉ:- 10.00 గంటలకు ......ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల.అశోక్ గారి అధ్యక్షతన ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ గారి సూచనల మేరకు , కేంద్ర ఎన్నికల కమిషన్(ఓటుచోరి) వ్యవహారాలపై రేపు ములుగు మీూా క్యాంపు కార్యాలయం నుంచి ములుగు కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలి అనంతరం, కలెక్టర్ గారికి వినతిపత్రం అందచేయటం జరుగుతుంది.....ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న తెలంగాణా రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క గారు విచ్చేస్తున్నారు.....కావున, మండలంలోనీ సీనియర్ నాయకులు , అన్ని గ్రామాల అధ్యక్షులు, మండల నాయకులు , నాయకులు,ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని మనవి....



ఇట్లు
సుధాకర్ దుబాసి .
తాడ్వాయి మండల యూత్ ఉపాధ్యక్షులు .....

# కన్నీళ్లలో కనిపించిన కృతజ్ఞత.. చూపుల్లో మెరిసిన ఆనందం

**•వృద్ధుల కంటి చూపుకు అండగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**
**•17వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 976 మందికి పరీక్షలు.. 183 మందికి ఆపరేషన్ల ఎంపిక**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: సంస్థాన్ నారాయణ్‌పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన 17వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు మహిళలు పెద్ద సంఖ్యలో శిబిరానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు తమ కంటి సమస్యలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.
కంటి చూపు సరిగా కనిపించక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ వృద్ధుడు తన సమస్యను ఎమ్మెల్యేకు వివరించగా మరో వృద్ధురాలు తనకు కంటి ఆపరేషన్ జరుగుతుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. తమను ఆప్యాయంగా పలకరిస్తూ పెద్ద కొడుకులా ఆదరిస్తున్నారని పలువురు వృద్ధులు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన సమయంలో ముడతలు పడిన చేతులతో ఆయనను ఆప్యాయంగా



తాకుతూ వృద్ధులు చూపిన అభిమానం శిబిరంలో ప్రత్యేకంగా కనిపించింది.
కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన ఐదు కౌంటర్లను పరిశీలించి కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.
కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులు మహిళలతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆపరేషన్లకు ఎంపికైన వారికి వైద్య చికిత్సపై భరోసా కల్పించారు.ఓ వృద్ధ మహిళకు రక్తపోటు పెరుగుతున్న విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే ఆమెను ప్రత్యేకంగా కూర్చోబెట్టి వైద్య పరీక్షలు చేయించారు.
శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయం కల్పించారు. భోజనం చేశారా లేదా అనే విషయాన్ని కూడా నిర్వాహకుల ద్వారా తెలుసుకుంటూ ఏర్పాట్లను పరిశీలించారు.ఉచితంగా కంటి పరీక్షలు ఆపరేషన్ సదుపాయం కల్పించడం పట్ల శిబిరానికి వచ్చిన పలువురు వృద్ధులు, మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.16 శిబిరాల్లో 12,306 మందికి కంటి పరీక్షలు మునుగోడు నియోజకవర్గంలో ఎవరూ కంటి సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటివరకు 16 విడతల్లో నిర్వహించిన శిబిరాల ద్వారా 12,306 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 2,673 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. మరో 5,522 మందికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు.17వ విడత శిబిరంలో మొత్తం 976 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 183 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు.వీరిలో 111 మందిని హైదరాబాద్‌లోని శంకరా కంటి ఆసుపత్రికి ఆపరేషన్ల కోసం తరలించారు.ఫీనిక్స్ ఫౌండేషన్ శంకరా కంటి ఆసుపత్రి సహకారంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నారు.

# బీసీల ఐక్యతతోనే అభివృద్ధి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: గోపాలపురం నియోజకవర్గ మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సమాఖ్య ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం బుట్టాయిగూడెం బీసీ కాలనీలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ద్వారకాతిరుమల మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నాయకులు మాట్లాడారు.నియోజకవర్గంలో సగం జనాభాకు పైగా ఉన్న బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు ఉన్నత స్థానాలు కల్పించిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలని నిర్ణయించడం హర్షణీయమని అన్నారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అందరూ అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సమాఖ్య అధ్యక్షుడు రొంగల



సత్యనారాయణ, దేవరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు తంగెళ్ల మునేశ్వరరావు, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు వేముల నాగరాజు, నల్లజర్ల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొర్రా సత్యనారాయణ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మైనం సింహ, మండల బీసీ నాయకులు కంపసాటి రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కేత గౌరీశ్వరరావు, మాజీ సర్పంచ్ కేత సుబ్రహ్మణ్యం, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.సమావేశంలో మాట్లాడుతున్న ద్వారక తిరుమల మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్

# బోనకల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక...

**•2వ సారి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా డేగల వేలాద్రి...**
**•కార్యదర్శిగా మాగి ముఖేష్ ఎన్నిక...**
**•ఐక్యతతో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం:నూతన నాయకత్వం...**
**•బోనకల్, ఖమ్మం జిల్లా,**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: - మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం గౌరవ అధ్యక్షులు బానోతు శ్రీనివాస్ రాథోడ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రాథమిక సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక విలేకరుల సమక్షంలో సంతోషకరమైన వాతావరణంలో ఈ నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయబడింది. గౌరవ అధ్యక్షుడిగా బానోతు శ్రీనివాస్ రాథోడ్, అధ్యక్షుడు డేగల వేలాద్రి, ప్రధాన కార్యదర్శి మాగి



ముఖేష్, ట్రెజరర్ గా ఎస్.కె. పెంట్ సాహెబ్, ఉపాధ్యక్షులుగా కొణతాలపల్లి నాగేశ్వరరావు, షేక్ మదార్ సాహెబ్, సహాయ కార్యదర్శి నాగటి రాజశేఖర్,
ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె. బడే సాహెబ్ లు ఎన్నికయ్యారు.

**జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతాం: అధ్యక్షుడు డేగల వేలాద్రి...**

ఈ సందర్భంగా ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డేగల వేలాద్రి మాట్లాడారు.”బోనకల్ మండలంలోని విలేకరులందరినీ సమన్వయం చేసుకుంటూ, జర్నలిస్టుల సంక్షేమానికి,వారి హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. ప్రజా సమస్యలను నిరంతరం వెలికితీస్తూ,ప్రభుత్వానికి అధికారులకు ప్రజా సమస్యల పరిష్కార దిశగా వారధిగా నిలవడమే ప్రెస్ క్లబ్ ముఖ్య ఉద్దేశం. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.”

**సంస్థ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తాం:కార్యదర్శి మాగి ముఖేష్...**

అనంతరం కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన మాగి ముఖేష్ మాట్లాడుతూ... మండలంలో పనిచేస్తున్న విలేకరుల ఐక్యతకు, క్లబ్ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు, ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమంతో పాటు వారి రక్షణకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం. నన్ను విశ్వసించి కార్యదర్శిగా ఎన్నుకున్న సహచర జర్నలిస్టు మిత్రులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో బోనకల్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్.కె. బాజీ షరీఫ్, యంగళ గౌతమ్, తగరం రమేష్, తెల్లబోయిన సుమన్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన నాయకత్వంలో ప్రెస్ క్లబ్ మరింత ముందుకు వెళ్లాలని వారు ఆకాంక్షించారు.

# పేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలి

**•గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు కేటాయించాలి**
**•ఇల్లు నిర్మించేందుకు 5 లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలి**
**•టిడ్కో ఇళ్లపై ఉన్న లోన్లను తక్షణమే రద్దు చేయాలి**
**•లబ్ధిదారులకి న్యాయం చేయాలి**
**•సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్**







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సీపిఐ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలు క్రితం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి వాగ్దానం చేసిందని, రెండు సంవత్సరాలు దాటినా ఆ వాగ్దానంను అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఆర్థిక సాయం అందించాలని, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు కేటాయించి, ఇల్లు నిర్మించేందుకు ఐదు లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆయన అన్నారు. సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూ.. అధిక ధరలు, అధిక భారాలు, అధిక రెంట్లతో పేద ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఇల్ల స్థలాలు కేటాయించి అర్జీ లిస్ట్ తయారుచేసి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన అన్నారు. అదేవిధంగా కోటాల ద్వారా ప్రజలకి నిత్యావసర వస్తువులను అందించాలని ఎల్నినో ప్రభావం వల్ల
రైతులు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రోడ్డ అంజిరెడ్డి, సిహెచ్. నాగేశ్వరావు, యు.రాజు, బుల్లెట్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలేసుడిని దర్శించుకున్న నరసాపురం ఎమ్మెల్యే

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ దర్శించుకున్నారు. నరసాపురం నియోజకవర్గానికి చెందిన విశ్వబ్రాహ్మణులు, జనసైనికులతో కలిసి



ఆయన శ్రీవారి దివ్య దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నరసాపురం నియోజకవర్గ



ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శ్రీవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# నెల్లూరులో రూ.3,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం

- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

నెల్లూరు నగరంలో రూ.3,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. నగర సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, మార్కెట్లు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన తదితర పనులను వేగంగా చేపడుతున్నామని చెప్పారు.ఆదివారం నెల్లూరు నగరంలోని వివిధ డివిజన్లలో మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 4వ డివిజన్ కృష్ణవేణి స్కూల్ వీధిలో రూ.16 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, 7వ డివిజన్ వైవీఎం ఎలిమెంటరీ స్కూల్ సమీపంలో రూ.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 9వ డివిజన్ నవాబుపేటలో రూ.60 కోట్లతో నిర్మించనున్న ఆధునిక మార్కెట్ పనులకు కూడా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2028 జూన్ 12 నాటికి నెల్లూరు నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 12లోపు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పథకాలను పూర్తి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం పనులను పూర్తి చేయకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయని, ప్రస్తుతం మళ్లీ నిధులు తీసుకువచ్చి పనులను పూర్తి




చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు నగరాన్ని దోమలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు.నవాబుపేట మార్కెట్ యార్డులో రూ.60 కోట్లతో ఆధునిక మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. తొలిదశలో రూ.13 కోట్లతో పనులు ప్రారంభిస్తామని, వ్యాపారులతో చర్చించి వారికి అనుకూలంగా నిర్మాణాలను చేపడతామని చెప్పారు.నగరంలోని ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులతో పాటు స్విమ్మింగ్ పూల్స్ వంటి సదుపాయాలను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలకు ముఖ్యమంత్రి రూ.50 వేల కోట్ల నిధులు అందించారని తెలిపారు.నెల్లూరులో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్వలేక చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని మంత్రి నారాయణ అన్నారు. అసత్య ఆరోపణలతో తనపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని, వారి విమర్శలను ప్రజలు విశ్వసించరని చెప్పారు. తాను కూడా వాటిని పట్టించుకోనని స్పష్టం చేశారు.ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని మంత్రి తెలిపారు. పేదల అభ్యున్నతికి తన సొంత నిధులను కూడా ఖర్చు చేస్తున్నానని చెప్పారు. తాను సంపాదించాలని అనుకుంటే నారాయణ సంస్థల ద్వారా వేల కోట్లు సంపాదించుకోవచ్చని, వివిధ రాష్ట్రాల్లోని నారాయణ విద్యా సంస్థల్లో 6 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, లక్ష మంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. విమర్శలు చేసే ముందు ఆలోచించుకోవాలని సూచించారు.మంత్రి వెళ్లిన ప్రతి ప్రాంతంలో స్థానికులు ఆయనకు స్వాగతం పలికారు. ప్రజలతో మమేకమైన మంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, అసిస్టెంట్ కమిషనర్ రేష్మా, కార్పొరేషన్ ఈఈ అనీల్ కుమార్, డీఈ శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న జిల్లాలో అట్టహాసంగా .. పల్లె పండుగ 3.0

- 12వేల కోట్లతో వీబీజీ రాంజీ పనులకు శ్రీకారం చుట్టనున్న సీఎం, డిప్యూటీ సీఎం
- లక్ష మందితో భారీ బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు
- ఏర్పాట్లపై అధికారులతో సమావేశమైన రాష్ట్ర మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

వరికుంటపాడు మండలం రామాపురం వద్ద ఈ నెల 29న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొననున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.నెల్లూరు నగరంలోని మంత్రి




నారాయణ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు కృష్ణా రెడ్డి, కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఉగ్ర నరసింహా రెడ్డి, ఏలూరి సాంబశివరావు, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ నెల 29న వరికుంటపాడు మండలం రామాపురం వద్ద నిర్వహించనున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో మంచినీరు, ఆహారం, రాకపోకలు, పార్కింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శాఖల వారీగా సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

ఈ నెల 29న జిల్లాలో పల్లె పండుగ 3.0ను పెద్ద పండుగగా నిర్వహించనున్నామని, లక్ష మందితో భారీ బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమష్టిగా పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మండవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాచర్ల ప్రీమియర్ లీగ్

- ఐపీఎల్ తరహాలో మాచర్ల ప్రీమియర్ లీగ్ ఆవిష్కరించిన మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవి
- ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నాయకులు హాజరవుతారు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల పట్టణం నందు ఆదివారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాట్లాడుతూ గత కొంతకాలం నుండి యువత చెడు వ్యసనాలను అలవాటు చేసుకున్నట్లు గమనించి వారి దృష్టి మళ్లించేందుకు యువత ఎంతగానో ఇష్టపడే క్రీడ అయినా క్రికెట్ ను యువతకు మాచర్ల నియోజకవర్గ స్థాయిలో పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అవినీతి లేని సమాజం , మహిళల సాధారిక, ఎన్విరాన్మెంటల్ ఇష్యూస్ మొదలగున్న వాటి కొరకు సంస్థ కృషి చేస్తున్నట్లు తెలిపారు.

క్రీడాకారుల ఎంపిక

ఇండియన్ ప్రీమియర్ లీగ్ తరహాలో మాచర్ల ప్రీమియం లీగ్ లోని క్రీడాకారులను వేలంపాట ద్వారా వివిధ రంగాలకు చెందిన వారు వేలంపాటలో పాల్గొని సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఒక టీం ధర లక్ష యాభై వేల రూపాయలు గా నిర్ణయించారు.

క్రీడాకారుల రిజిస్ట్రేషన్




ముందుగా నియోజకవర్గ స్థాయిలోని క్రికెట్ క్రీడాకారులకు సంబంధించిన పూర్తి వివరాలు వారి యొక్క ప్రతిభ, రికార్డులు అన్నీ పరిశీలించి ఒక బుక్లెట్ రూపంలో భద్రపరిచినట్లు తెలిపారు. వారికి సంబంధించిన వివరాలను వేలంపాటలో పాల్గొనే వారికి అందించినట్లు తెలిపారు.

క్రీడాకారుల వేలం పాట

క్రీడాకారులకు సంబంధించిన వివరాలను వేలంలో పాల్గొనే అధినేతలకు అందించి లిఆగస్టు 15లితేదీన వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న సుమారు 270 మంది క్రీడాకారులను జరిగిన వేలంపాటలో వివిధ రకాల సంస్థ యజమానులు చేజిక్కించుకున్నారు.

ఈ నియోజకవర్గస్థాయి క్రికెట్ క్రీడా పోటీలో మొత్తం 8 జట్లు గా ఉన్నాయి. ఐదు మండలాలకు సంబంధించి ఐదు జట్లు మాచర్లకు సంబంధించి మూడు క్రికెట్ జట్లు ఉన్నాయి. జుట్టుకు 20 మంది క్రీడాకారులు ఎన్నికైనట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు మినిమం మూడు వేల రూపాయలకు సంబంధించిన క్రీడ సామాగ్రి అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ వేలంపాటలో నాగార్జునసాగర్ కు చెందిన రాజు ను 30000 కి కొనుగోలు చేసినట్లు తెలిపారు.

సుమారు ఈ ప్రీమియర్ లీగ్ 42 లక్షల రూపాయలతో నిర్వహిస్తున్నట్లు మండల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తెలిపారు.

లి30వ తారీఖున లీగ్ ప్రారంభం

మాచర్ల నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న మండవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాచర్ల ప్రీమియం లీగ్ ఈనెల 30వ తేదీన ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. అక్టోబర్ 19 తేదీన ఫైనల్ మ్యాచ్ జరుగుతున్నట్లు తెలిపారు. మాచర్ల పట్టణంలో గల స్థానిక ఎస్ కే బి ఆర్ క్రీడా మైదానంలో జరుగుతాయని తెలిపారు. మొదటి బహుమతి రెండు లక్షల రూపాయలు రెండవ స్థానం పొందిన వారికి 1,50,000/-బహుమతిగా ఇస్తున్నట్లు తెలిపారు. వచ్చిన ప్రైజ్ మనీ లో 60 శాతం క్రీడాకారులకు 40 శాతం టీం ఓనర్స్ కు ఉన్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తో టీం ఓనర్స్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగింపు

మాచర్ల ప్రీమియం లీగ్ ఉద్దేశిస్తూ మాట్లాడిన మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవి ఈ నియోజకవర్గస్థాయి క్రికెట్ ప్రీమియం లీగ్ ద్వారా జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు మాచర్ల నియోజకవర్గానికి రావాలని ఆకాంక్షించారు.

# పేరుపాలెం బీచ్‌కు పోటెత్తిన పర్యాటకులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

వారాంతం కావడంతో పేరుపాలెం బీచ్‌కు పర్యాటకులు భారీగా తరలివచ్చారు. సముద్ర తీరంలో ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తూ కుటుంబ సభ్యులు, స్నేహితులతో సందడి చేశారు. ఉదయం నుంచే బీచ్ పరిసరాల్లో పర్యాటకుల రద్దీ కనిపించింది. సముద్రపు అలలను వీక్షిస్తూ, తీరంలో సరదాగా గడుపుతూ ఉత్సాహంగా కనిపించారు. పర్యాటకుల రాకతో బీచ్ పరిసర ప్రాంతాలు



సందడిగా మారాయి. పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో తాగునీరు, పారిశుధ్యం, వాహనాల పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సందర్శకులు కోరుతున్నారు.

# 11,12,13,14 వార్డుల్లో పర్యటించి..




- సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లపై మున్సిపల్ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే జూలకంటి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

మాచర్ల పట్టణంలోని 11,12,13,14వ వార్డుల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటించి, కొత్తగా చేపట్టాల్సిన పనులను గుర్తించి, నూతనంగా నిర్మించాల్సిన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లపై మున్సిపల్ అధికారులతో సమీక్షించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తారు రోడ్డు లేదు.. పాఠశాలకు భవనం లేదు.. పులిగొంది గ్రామస్తుల ఆవేదన

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం: గత్తంపాకల నుంచి పులిగొంది గ్రామం వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల రహదారి అధ్వానంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారి మంజూరైనట్లు శిలాఫలకం ఏర్పాటు చేసి మట్టి పోశారని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని గ్రామస్తులు చెబుతున్నారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారిపై వేసిన మట్టి కొట్టుకుపోయి గుంతలు, రాళ్లు ఏర్పడ్డాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయపడుతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ కూడా గ్రామానికి చేరుకోలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. గత్తంపాకలు, లక్కవరం, నిమ్మలపాలెం, పొలంబంధ, రామపాలెం, నడుంపాలెం తదితర గ్రామాల ప్రజలు ఈ రహదారిపై ఆధారపడి ఉన్నారని తెలిపారు.

మరోవైపు పులిగొంది గ్రామంలో నాడు-నేడు పథకంలో చేపట్టిన పాఠశాల భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిందని గ్రామస్తులు చెబుతున్నారు. దాతల సహాయంతో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో విద్యాబోధన కొనసాగిస్తుండగా, భారీ వర్షాలు, గాలులకు రేకులు ఎగిరిపోయాయని తెలిపారు. దీంతో విద్యార్థులకు ఇప్పుడు ఎక్కడ బోధన నిర్వహించాలంటూ స్కూల్ చైర్మన్ ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామంలో అంగన్‌వాడీ భవనం, కమ్యూనిటీ హాల్, సీసీ





రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కూడా లేవని కొర్ర సన్యాసిరావు, కొర్ర లక్ష్మయ్య, కొర్ర బుజ్జయ్య, కొర్ర రంగారావు, గెమ్మెల లింగయ్య తెలిపారు.

గత్తంపాకల నుంచి పులిగొంది వరకు తారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# వర్షపు నీటితో కొయ్యలగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల అవస్థలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఆవరణలో వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో బస్టాండ్ పరిసరాల్లో దోమల బెడద పెరగడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు.వర్షం కురిసిన ప్రతిసారీ బస్టాండ్ ఆవరణలో ఇదే పరిస్థితి నెలకొంటుందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. బస్టాండ్‌లో సరైన నీటి మళ్లింపు వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక అక్కడే నిలిచిపోతుందని వారు చెబుతున్నారు.నీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని, దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ ఆవరణలో నిలిచిన నీటిని తొలగించడంతో పాటు, శాశ్వతంగా




నీరు నిల్వ కాకుండా సరైన డ్రైనేజీ, నీటి మళ్లింపు వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు..!



-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

మాచర్ల పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేపట్టనున్నమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. ఆదివారం పట్టణ పరిధిలోని 11,12,13,14వ వార్డుల నందు సుడిగాలి పర్యటన చేశారు. రోప్ లైన్, ఎస్సి, చెంచు,గౌడ, ఎర్రగడ్డ, విశ్వబ్రాహ్మణ కాలనీలలో పర్యటించి, స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డుల నందు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. విశ్వబ్రాహ్మణ ఖాళీలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గన్నోజు శంకరాచారి, బాలకృష్ణ చారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ



కార్యక్రమంలో టీడీపీ నాయకులు కజ్జం సైదయ్య, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్, శశిరెడ్డి, షేక్ జానీ, చెన్నకేశవులు,భవాని శంకర్, జంధ్యాల సత్యనారాయణ, వేముల గంగమ్మ, శంకర్ నాయక్, మల్లెల శివ శంకర్, డేవిడ్ చెన్నయ్య, గడ్డం అంజి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ 3.0 విజయవంతానికి శ్రేణులు సమాయత్తం కావాలి

- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పిలుప
- ఆత్మకూరులో టీడీపీ--జనసేన--బీజేపీ నాయకులతో మంత్రి ఆనం సమావేశం
- రామాపురం సభకు భారీ జనసమీకరణ..లక్ష మందితో భారీ బహిరంగ సభ
- మెట్ట ప్రాంతాల అభివృద్ధికి పల్లె పండుగ 3.0 వరం
- నెల్లూరు జిల్లా నుంచి వీబీ--జీ రామ్ జీ పథకానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకం : ఆనం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
ఈ నెల 29న నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జరగనున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎన్డీఏ కూటమి శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

ఆత్మకూరు పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో కోఆర్డినేటర్ కొమ్మలపాటి శ్రీధర్ తో కలిసి ఆదివారం టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులతో, అధికారులతో విడివిడిగా మంత్రి ఆనం ప్రత్యేక సమావేశం నిర్వహించి సభ ఏర్పాట్లు, జనసమీకరణ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన చర్యలు, కూటమి శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.

రామాపురంలో జరిగే పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా నిలిచేలా నిర్వహించాలని మంత్రి ఆనం సూచించారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుంచి పెద్దఎత్తున ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చేలా ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని చెప్పారు. గ్రామాల వారీగా జనసమీకరణ, వాహనాల ఏర్పాటు, ప్రజలను సభా ప్రాంగణానికి తీసుకురావడం, తిరిగి సురక్షితంగా వారి గ్రామాలకు చేర్చడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పార్కింగ్, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవలు తదితర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని మంత్రి ఆనం స్పష్టం చేశారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**లక్ష మందితో భారీ బహిరంగ సభ**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొనే రామాపురం సభకు భారీగా ప్రజలను తరలించి లక్ష మందితో భారీ బహిరంగ సభగా నిర్వహించేలా కూటమి శ్రేణులు కృషి చేయాలని మంత్రి ఆనం సూచించారు. ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత వచ్చేలా పెద్దఎత్తున ప్రజల భాగస్వామ్యాన్ని కల్పించాలని కోరారు.

**మెట్ట ప్రాంతాలకు పల్లె పండుగ 3.0 వరం**

ఉదయగిరి, ఆత్మకూరు వంటి మెట్ట ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి పల్లె పండుగ 3.0 ఎంతో కీలకమని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఉపాధి అవకాశాల కోసం ఈ ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, రహదారులు, ఉద్యాన పంటలు, పశుసంపదకు సంబంధించిన వసతులు అభివృద్ధి చెందితే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

**రూ.11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో భారీ అభివృద్ధి పనులు**

పల్లె పండుగ 3.0 కింద రాష్ట్రవ్యాప్తంగా రూ.11,085 కోట్లతో భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో కేంద్ర వాటాగా రూ.5,391 కోట్లు, రాష్ట్ర వాటాగా రూ.5,694 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వివరించారు.

రూ.2,700 కోట్లతో 6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం, రూ.7,550 కోట్లతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రూ.300 కోట్లతో పాడి రైతుల కోసం 22,000 మినీ గోకులాలు, రూ.225 కోట్లతో 50,000 ఎకరాల్లో ఉద్యాన పంటల పెంపకం, రూ.110 కోట్లతో 1,000 కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రైన్లు, రూ.200 కోట్లతో బస్ షెల్టర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, రచ్చబండలు తదితర పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

నెల్లూరు జిల్లా నుంచే వీబీ--జీ రామ్ జీ పథకానికి శ్రీకారం

గ్రామీణ ప్రాంతాల్లో రహదారి అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసేందుకు వీబీ--జీ రామ్ జీ పథకం కింద భారీగా నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. వీబీ--జీ రామ్ జీ కింద రూ.1,750 కోట్లు, గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కింద రూ.3,800 కోట్లు, నాబార్డ్, సాస్కీ, ఇతర నిధుల ద్వారా మరో రూ.2,000 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల అనుసంధానానికి 6,000 కిలోమీటర్ల మేర పనులు చేపట్టడంతో పాటు, తారు రోడ్ల నిర్మాణం, ఉద్యానవన ప్రాంతాలను అనుసంధానించే రహదారుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి తెలిపారు.

**పల్లె పండుగ 1.0, 2.0తో గ్రామీణ ప్రాంతాల్లో మార్పు**

పల్లె పండుగ 1.0 కింద 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 22,514 పశువుల షెడ్లు, 21,000 వ్యవసాయ పంట కుంటలు, 64 వేల ఎకరాల్లో ఉద్యాన పంటల పెంపకం చేపట్టినట్లు తెలిపారు.

పల్లె పండుగ 2.0 కింద 2,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 8,300 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 15,750 పశువుల షెడ్లు, 15,500 పశువుల నీటి తొట్టెలు, 86 వేల వ్యవసాయ కుంటలు, 82 వేల వ్యక్తిగత సోక్ పిట్లు, 32 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టినట్లు మంత్రి వివరించారు.

**కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధికి బాటలు**

పల్లె పండుగ 3.0 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపడుతున్న భారీ గ్రామీణాభివృద్ధి కార్యక్రమమని మంత్రి ఆనం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు బలోపేతం కావడంతో పాటు రైతులు, పాడి రైతులు, ఉద్యాన రైతులకు మేలు చేకూరుతుందని చెప్పారు. రామాపురం నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ఆత్మకూరు నియోజకవర్గం నుంచి కూటమి శ్రేణుల ఐక్యతను చాటాలని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. అన్ని మండలాలు, గ్రామాల నాయకులు సమన్వయంతో పనిచేసి పెద్దఎత్తున ప్రజలను సభకు తరలించాలని సూచించారు.

ఈ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండలాల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొని పల్లె పండుగ 3.0 సభ ఏర్పాట్లు, జనసమీకరణ, రవాణా, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కొమ్మలపాటి శ్రీధర్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# 28 పంచాయతీల్లో సీసీ రోడ్ల నిర్మాణం - ఎమ్మెల్యే మద్దిపాటి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
ద్వారకాతిరుమల మండలంలోని 28 గ్రామ పంచాయతీల పరిధిలో రూ. 9 కోట్ల 2 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. ఇందులో భాగంగా రామసింగవరం పంచాయతీ గొడుగుపేట గ్రామానికి లక్ష్మీపురం నుంచి గొడుగుపేట వరకు రూ. 1.08 కోట్లతో సీసీ రోడ్డు నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు సరైన రహదారి సౌకర్యం లేని ఆ గ్రామానికి శాశ్వత రహదారి వేయాలన్న లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నామన్నారు. మిగిలిన పంచాయతీల్లో రూ. 8 కోట్లతో రోడ్ల నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని, మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

# బీసీ సంక్షేమ సంఘ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మండవల్లి మండలం లోకుమూడి గ్రామములో ధత్త్రాశ్రమం నందు ఏర్పాటు చేసిన బీసీ సంఘాల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు సాంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి బీసీ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ రుణాలు నేరుగా అందిస్తున్నామని బీసీ లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొమ్మేటి వెంకట్ రెడ్డి విగ్రహావిష్కరణ మహోత్సవ వేడుక

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తో కలిసి కలిదిండి మండలం మూలలంక గ్రామములో ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సమాజ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ మహోత్సవములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని ముందుగా మంత్రి వాసంశెట్టి సుభాష్ కి స్వాగతం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఈరోజు మనం ఒక గొప్ప చారిత్ర కలిగిన మహానుభావుడు, సమాజంలో విద్యా విప్లవానికి నాంది పలికిన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం ఆవిష్కరించుకోవటం మన అందరి అదృష్టం. ఇలాంటి మహానుభావులను ఎల్లప్పుడూ స్మరించుకుంటు మన భావి తరాలకు తెలియజేయలని అన్నారు. మన కూటమి ప్రభుత్వం శెట్టిబలిజల దశాబ్దాల ఆకాంక్షను నెరవేరుస్తూ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని (మార్చి 23) రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించాలని చారిత్రాత్మక జీవోను జారీ చేసింది. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసిన ఇలాంటి మహానుభావులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొత్తా నాగేంద్ర కుమార్, మరియు కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ. 3 లక్షల విరాళం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు ద్వారా 3,00,000 రూపాయలు సమకూరింది. ఆదివారం కృష్ణ జిల్లా కోసూరి వాస్తవ్యులు కాకర్ల సురేష్ దంపతులు రూ.2,00,000/-, మరియు మరొక భక్తుడు హనుమాన్ జంక్షన్ వాస్తవ్యులు కొల్లిపర హర్షిత కుటుంబ సభ్యులు 1,00,000/- విరాళాన్ని దేవస్థానం అన్నదాన కార్యాలయంలో ఏఈఓ రమణ రాజు, ఏఈఓ నటరాజు రావు దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.



# చిన్నారి నీ ఆశీర్వదించిన ఎమ్మెల్సీ జయమంగళ

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
కైకలూరు నియోజకవర్గం సెప్టెంబర్ 27:మండవల్లి మండలం. పెరికేగూడెం గ్రామ వాస్తవ్యులు జనసేన పార్టీ నాయకులు, కైకలూరు మండల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెన్నంశెట్టి రాజేశ్వరి, నందకిషోర్ కుమార్తె పుష్పలంకరణ వేడుకలో పాల్గొని చిన్నరి అనన్య.ను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు జయ మంగళ వెంకటరమణ. శుభకార్యం లో చెన్నం శెట్టి వారి బంధువులు, మిత్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# గుర్రం జాషువా సాహిత్య సేవా పురస్కారం అందుకున్న.. "పసుపుల రాజశేఖర్"..!!

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని చిట్వేలు మండలం, చిట్వేలి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులు మరియు ఎన్నిసి అధికారి విధులు నిర్వహిస్తున్న పసుపుల రాజశేఖర్ , అంతర్జాతీయ సాహిత్య, సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థ ఉషోదయ ఫౌండేషన్, తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన కవిత, గేయ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచినందుకు ఆయనకు "గుర్రం జాషువా సాహిత్య సేవా పురస్కారం" ఆదివారం పల్నాడు జిల్లా నరసరావుపేట లెనిన్ నగర్ జ్యోతిరావు పూలే కళ్యాణ మండపంలో ఘనంగా సత్కరించారు.



ఈ పురస్కార ప్రదాన కార్యక్రమంలో పసుపుల రాజశేఖర్‌ను జాషువా పురస్కార ప్రశంసా పత్రం, శాలువ, మెమెంటో, పూలదండతో ఘనంగా సత్కరించారు...కార్యక్రమానికి ఉషోదయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డా. ధనాసి ఉషారాణి, తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ యూవీ రత్నం సంయుక్తంగా ఆధ్వర్యంలో నిర్వహించారు.

కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు విజయకుమార్, లీలా మోహన్ కృష్ణ, పల్నాడు జిల్లా ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి, దైవజ్ఞ రత్న, స్వర్ణ కళాభిజ్ఞ డా. బొక్క శ్రీనివాస్ రావు, ప్రభుత్వ తెలుగు అధ్యాపకులు పసల గీతా కళ్యాణి తదితరులు పాల్గొని రాజశేఖర్‌ను ఘనంగా సత్కరించారు...ఈ సందర్భంగా పసుపుల రాజశేఖర్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, సాహిత్యకారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు... సాహిత్య రంగంలో ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు..

# వినాయక చవితి వేడుకల్లో భాగంగా సుబ్రహ్మణ్యేశ్వరంలో అఖండ అన్న సమారాధన కార్యక్రమం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం సుబ్రహ్మణ్యేశ్వరం గ్రామం లో కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా అఖండ అన్న సమారాధన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏం. ఎల్. ఏ. గడికోట మోహన్ రెడ్డి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
లక్కీరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం మాజీ సర్పంచ్ యనమల రాజబాబు సోదరుడు సుబ్బరాయుడు మల్లూరమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏం. ఎల్. ఏ. గడికోట మోహన్ రెడ్డి , మాజీ ఎంపీపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కాలాడి ప్రభాఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపి సమరసింహ రెడ్డి,సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి, దీన్నేపాడు వైస్సార్సీపీ యువ నాయకులు గజేంద్రా రెడ్డి,రామాపురం వైస్సార్సీపీ యువ నాయకులు సూరం వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసి సభ్యులు,పలువురు వైస్సార్సీపీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# వైసీపీ అరాచకాన్ని క్షమించను..!

**●ప్రజల ఆకాంక్ష నెరవేర్చేలా సమగ్రాభివృద్ధి..!**

**●ఎమ్మెల్యే జూలకంటి**

త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:
నియోజకవర్గంలో వైసిపి అరాచకాన్ని క్షమించేదే లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తేల్చి చెప్పారు. ఆదివారం మండల పరిధిలోని ఎంఎస్ఎంఈ పార్క్ వద్ద జల్ జీవన్ మిషన్ నిధులతో రాయవరం జంక్షన్ నుంచి కారంపూడి వరకు నిర్మిస్తున్న పల్నాడు గ్రిడ్ వాటర్ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.., ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అందిస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకొస్తున్న పెట్టుబడులను చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ఓటు అరాచకానికా..? అభివృద్ధికా..?అని ప్రజలను అడిగితే కూటమి పార్టీలకే తమ మద్దతు అంటూ ఎప్పుడో నిర్ణయించుకున్నారని చెప్పుకొచ్చారు. జల్ జీవన్





మిషన్ తో నియోజకవర్గ వ్యాప్తంగా మంచినీరు, వరికపూడిశెల నిర్మాణంతో రైతులందరికీ సాగునీరు కచ్చితంగా అందిస్తామని భీమా వ్యక్తం చేశారు. రూ. 36 వేల కోట్లతో 36 ప్రాధాన్యత సాగునీటి ప్రాజెక్టుల జాబితాలో వరికపూడిశెల ప్రాజెక్టుకు చోటు లభించడం గర్వంగా ఉందన్నారు. వచ్చే ఏడాది నాటికి నియోజకవర్గంలో సాగు,తాగు నీరు పుష్కలంగా అందుతుందని జోష్యం చెప్పారు. అలానే మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఘన వ్యర్ధాల నిర్వహణకు సమర్ధవంతమైన చర్యలు చేపడుతున్నావని పేర్కొన్నారు. పట్టణ విద్యుత్ దీపాల నిర్వహణ బాధ్యతలను పిపి మోడ్ లో ప్రైవేట్ సంస్థలకు ఇస్తున్నామని.., ఇకపై నిరాటంక విద్యుత్ సరఫరా నిర్వహణ జరుగుతుందన్నారు. జోడెద్దుల్లా అభివృద్ధి,సంక్షేమం రాష్ట్రంలో పరుగులు పెడుతుంటే.., అది చూస్తున్న జగన్ రెడ్డికి జ్వరం భయం పట్టుకుందని విమర్శించారు. మెగా డీఎస్సీ పై బురద రాజకీయాలు చేస్తూ.., ఉపాధ్యాయులను అవమానిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటే నాయకుడి అభివృద్ధి కాదని, ప్రాంతాల అభివృద్ధి చెందితేనే ప్రగతి సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కజ్జం సైదయ్య, కొమెర దుర్గారావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కూనిశెట్టి రామకృష్ణ, వజ్రం నాయక్,బృంగ శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా అంటే ఖబడ్దార్ సూర్యనారాయణ గారు...

**●గుమ్మకోట భూములపై కూడా విచారణకు సిద్ధంగా ఉండండి:**

**●తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు**

త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:
చిలకలగెడ్డ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 6 భూమిపై టీడీపీ నాయకులు కన్నేశారని, ప్రభుత్వ భూమిలో టీడీపీ జెండా పెట్టారని వైసీపీ మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ చేసిన ఆరోపణలకు టీడీపీ మండల అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు ఘాటుగా స్పందించారు.
“ముందు ఆరోపణలు చేయడం కాదు... సర్వే నంబర్ చెప్పండి, రెవెన్యూ రికార్డులు బయటపెట్టండి. ప్రభుత్వ భూమి అయితే అధికారులకు ఫిర్యాదు చేయండి. విచారణ చేయించండి. తప్పు ఎవరిదైనా చర్యలు తీసుకోవాలని కోరండి. అంతేకానీ రాజకీయ ఆరోపణలతో ప్రజలను గందరగోళానికి గురిచేయడం మానుకోవాలి” అని ఆయన అన్నారు. అలాగే “కబ్జా” అనే పదాన్ని చాలా సులభంగా ఉపయోగించొద్దని సూర్యనారాయణను సోవేరి సుబ్బారావు



హెచ్చరించారు. “కబ్జా అంటే ఖబడ్దార్ సూర్యనారాయణ గారు... ఒక్క సర్వే నంబర్‌పై ఆరోపణలు చేయడం చాలా సులువు. కానీ భూమి వ్యవహారాలు రికార్డులతో తేలాలి. అందుకే త్వరలోనే గుమ్మకోట పంచాయతీ పరిధిలోని భూములపై కూడా సంబంధిత అధికారుల దృష్టికి అంశాలను తీసుకెళ్లి, అవసరమైన చోట సమగ్ర విచారణ కోరుతాం. వైసీపీ నాయకులు ఎక్కడెక్కడ భూముల విషయంలో వేలుపెట్టారనే ఆరోపణలు ఉన్నాయో, వాటన్నింటినీ అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించాలని కోరుతాం” అని ఆయన స్పష్టం చేశారు. “మా దగ్గర ఏదైనా ఆధారం ఉంటే అధికారుల ముందు పెడతాం. మీ దగ్గర చిలకలగెడ్డ సర్వే నంబర్ 6 విషయంలో ఆధారాలు ఉంటే మీరు కూడా బయటపెట్టండి. ఎవరి భూమి? ఏ ఖాతా? ఏ రికార్డు? ఏ హక్కు? ఎవరి ఆధీనంలో ఉంది? అన్నీ ప్రజల ముందుకు రావాలి. రెవెన్యూ రికార్డులే తుది ఆధారం కావాలి” అని అన్నారు.
ఏజెన్సీ ప్రాంతాల్లో భూమి వ్యవహారాలకు సంబంధించి ప్రత్యేక చట్టాలు, రెవెన్యూ నిబంధనలు అమల్లో ఉన్నందున, భూమి హక్కులు, ప్రభుత్వ భూములు, ఆక్రమణల వంటి అంశాలను రాజకీయ ఆరోపణలతో కాకుండా సర్వే, రెవెన్యూ రికార్డులు, చట్టపరమైన విచారణ ఆధారంగా తేల్చాలని ఆయన పేర్కొన్నారు. “టీడీపీపై బురదజల్లేందుకు ఆరోపణలు చేయడం ఆపండి. నిజంగా భూ కబ్జాలపై మీకు చిత్తశుద్ధి ఉంటే అధికారులతో విచారణ చేయించండి. మేము కూడా అదే కోరుతున్నాం. అవసరమైతే గుమ్మకోట పంచాయతీ పరిధిలోని భూములపై కూడా విచారణ జరగాలి. రికార్డులు బయటకు రావాలి. ఎవరు తప్పు చేశారో అధికారులే తేల్చాలి.” “ఆరోపణలు చేస్తే ఆధారాలతో రండి... విచారణకు మేము సిద్ధం. భూముల విషయంలో ఎవరి తప్పు బయటపడినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. టీడీపీపై ఆరోపణలు చేసి తప్పించుకునే రోజులు పోయాయి. భూమి వ్యవహారాల్లో పారదర్శకతే మా డిమాండ్.”

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు సభ్యత్వాలు వెన్నుముక లాంటివి

**తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి.**

త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:
మానవతా సేవా సంస్థకు సభ్యత్వాలు వెన్నెముక లాంటివని జిల్లా కమిటీ మెంబర్ తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి పేర్కొన్నారు
ఆదివారం నలంద హై స్కూల్ లో ఉదయం 9:00 గంటల కు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సెప్టెంబర్ నెల నెలవారీ సమావేశ్ని నిర్వహించారు
ఈ సమావేశానికి 34 మంది మానవతా సభ్యులు హాజరు కావడం జరిగింది.
ఈ కార్యక్రమానికి కడప జిల్లా ఈసీ అవేర్నెస్ మెంబర్ తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సంస్థ యొక్క సేవా కార్యక్రమాలను, అలాగే సంస్థకు సభ్యత్వాలు వెన్నుముక లాంటివని తెలియజేశారు.



అలాగే చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ సంవత్సరం సభ్యత్వ నమోదు గురించి చర్చించడం జరిగింది. దాదాపు 300 మంది పైన సభ్యత్వం పూర్తి చేస్తామని తెలియజేశారు. కేంద్ర కమిటీ సభ్యులు వై ప్రసాద్ యాదవ్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖలు వాటి సేవా కార్యక్రమాలు సభ్యత్వ వివరాల గురించి కూడా పూర్తిగా తెలియజేశారు. కన్వీనర్ ఆరె శివయ్య మాట్లాడుతూ సంస్థ యొక్క లావాదేవీల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య రెడ్డి రామాంజనేయులు, సుబ్బారెడ్డి, రవిశంకర్, ముక్తియార్ అహ్మద్, శ్రీనివాసులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను కొనియాడారు
ఈ కార్యక్రమంలో టి ఉమాపతి రెడ్డి, వై ప్రసాద్ యాదవ్, ఏఎస్ బాలసుబ్రమణ్యం, రీజియన్ కమిటీ సభ్యులు ఈవి కృష్ణ చైతన్య రెడ్డి,కార్యదర్శి ముక్తియార్ అహ్మద్, శివయ్య, రామాంజనేయులు, హెచ్ శ్రీనివాసులు, మనోహర్ రెడ్డి, వేణు, జయన్న, రెడ్డయ్య, సుబ్బయ్య, విశ్వనాథ్, శ్రీరాములు,, మానవతా మూర్తులు, మానవతా సభ్యులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# శిథిలమైన అంగన్వాడీ భవనాలను పట్టించుకోని అధికార యంత్రాంగం

**●కొత్త భవనాలు నిర్మించాలని గిరిజన నాయకుడు శెట్టి అబ్బాయిదొర డిమాండ్**

త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చీడిపాలెం పంచాయతీ పరిధిలోని చీడిపాలెం, పోతవరం గ్రామాల్లో అంగన్వాడీ భవనాలు శిథిలావస్థకు చేరడంతో చిన్నారులను నివాస గృహాల్లో అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందని మండల గిరిజన నాయకుడు శెట్టి అబ్బాయిదొర ఆవేదన వ్యక్తం చేశారు.అంగన్వాడీ భవనాల పరిస్థితిపై అనేకసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని



ఆయన ఆరోపించారు. చిన్నారుల ప్రాథమిక విద్య, పోషణ, ఆరోగ్య పరిరక్షణకు కీలకమైన అంగన్వాడీ కేంద్రాలకు కనీస వసతులు లేకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు.
గిరిజన ప్రాంతాల్లోని చిన్నారుల కోసం పనిచేస్తున్న అంగన్వాడీ కేంద్రాల భవనాలే శిథిలావస్థలో ఉంటే గిరిజన పిల్లల సంక్షేమంపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఏ విధంగా ఉందో అర్థమవుతుందని శెట్టి అబ్బాయిదొర పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండలంలోని శిథిలమైన అంగన్వాడీ భవనాలను పరిశీలించి, వాటి స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి సమస్యను తక్షణమే పరిష్కరించాలని శెట్టి అబ్బాయిదొర విజ్ఞప్తి చేశారు.

# పురాతన ఆలయాల అభివృద్దే ధ్యేయం..!

**●ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:
పురాతన ఆలయాల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. ఆదివారం మండల పరిధిలోని తేరాల గ్రామంలో కొలువుదీరిన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం అభివృద్ధికి అవసరమైన పనుల గురించి గ్రామ ప్రజలను, వేద పండితులను అడిగి తెలుసుకున్నారు. పరుశు



రాముడుచే ప్రతిష్ఠించి, పూజలు అందుకుంటున్న స్వామివారి ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే



సంకల్పంతో ఉన్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుజ్జుల పాపిరెడ్డి, ఎలీషా, పూజారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సి వడ్డేపల్లి లో పర్యటించిన యనమల మదన్మోహన్





త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:
రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచనల మేరకు కోనంపేట గ్రామం సి.వడ్డేపల్లిలో పర్యటించిన మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్
వడ్డేపల్లి పర్యటనలో భాగంగా.. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధికి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి నాయకత్వం మీద నమ్మకంతో... వైసీపీకి చెందిన కొన్ని కుటుంబాలు యనమల మదన్ మోహన్ తో చర్చించి, అనంతరం త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరడానికి సుముఖంగా ఉన్నామని తెలియజేయడం జరిగింది
ఈ విషయం మంత్రి మండిపల్లి ప్రసాద్ రెడ్డి కి తెలియజేసి చేరికను నిర్ణయిస్తామని వారికి మదన్ తెలియజేశాడు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నా మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు: రామశెట్టి సత్యనారాయణ





త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:
మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ ఎంపీపీ గా మరియు కొరగుంటపాలెం ఎంపీటీసీ సభ్యులుగా పదవి విరమణ చేసిన సందర్భంగా .. కొరగుంటపాలెం గ్రామం లోని ఉచ్చుల విజయ్ కుమార్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం సత్యనారాయణ ని పూలమాలతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు.. ముదినేపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించి అన్ని గ్రామాలను మండల పరిషత్ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు.. సత్యనారాయణ మాట్లాడుతూ.. ముదినేపల్లి మండల ప్రజలకు అలాగే కొరగుంటపాలెం గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో..గ్రామ. మాజీ పిఎసియస్ చైర్మన్ అచ్చుత రాంబాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కూటమి నాయకులతో ముఖాముఖి నిర్వహించి, పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే జూలకంటి





త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:
మాచర్ల పట్టణంలోని
11,12,13,14వ వార్డుల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి
పర్యటించి, స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని, మౌలిక వసతులు, సదుపాయాలను పర్యవేక్షించి, నూతనంగా నిర్మించాల్సిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు,తాగునీటి సరఫరా వంటి వాటిపై మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమీక్షించారు. తర్వాత వార్డుల్లోని కూటమి పార్టీల నాయకులతో ముఖాముఖి నిర్వహించి, పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, కంభంపాటి చంటి, క్లస్టర్-3 ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్ ఎస్ కే జానీ భాష,
ఉప్పుతోళ్ళ చెన్నకేశవులు,
బత్తుల చెన్నకేశవులు,
శివ శంకర్ నాయక్,
భవాని బాయ్ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6వ వార్డు చెన్నకేశవ కాలనీలో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం





త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:
మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని గుంటూరు రోడ్డులో గల చెన్నకేశవ కాలనీ లోని 6వ వార్డు లో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. వార్డు అధ్యక్షులు, వార్డు ఇన్చార్జి ఆలేటి వాసు, బూత్ ఇన్చార్జి నార్ల రాములు, మహిళా నాయకురాలు కడియం చారమ్మ, కార్యకర్తలు వీరమల్ల కోటేశ్వరావు, జగన్నాథం, పెద్ద వెంకటేశ్వర్లు, మహిళలు కార్యకర్తలు అందరూ కలిసి డోర్ టు డోర్ తిరగి అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించటం జరిగింది.

## 4వ వార్డు లో జరిగిన “ఇంటింటికీ తెలుగుదేశం” కార్యక్రమం

త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి టిడిపి కార్యక్రమం లో భాగంగా 4వ వార్డులో ప్రభుత్వ పథకాలు, పింఛన్లు లబ్ధిదారులకు అందిస్తున్న వివరాలను ఆశావాహులకు వివరిస్తూ సమస్యల పరిష్కారానికి భరోసా కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు తాటిపర్తి అవినాష్ రెడ్డి, కొమెర శివ, ఆవుల వెంకటేశ్వర్లు, తోటకూర దుర్గా, నాగినేని







సాగర్, షేక్ అబ్దుల్లా, కొమెర అశోక్, ఉప్పుతోల్ల వెంకటేష్, కొమెర శ్రీను, కార్తీక్, మాచర్ల నిఖిల్,శైలు, రమణ,ముక్కంటి, ఆదర్శ్, శ్రీను, వెంకటరమణ మరియు 4వ వార్డ్ లోని నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నాలుగు సిరీస్‌లుగా ‘రణబాలి’ డాక్యుమెంటరీ.. ప్రకటించిన మేకర్స్



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ  నటిస్తున్న తాజా పీరియాడికల్ యాక్షన్ డ్రామా ‘రణబాలి’ . ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదలైన ‘ఎందయ్యా సామి’  సాంగ్ మంచి టాక్‌ను సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఈ సానుకూల స్పందనని మరింతగా పెంచేందుకు మేకర్స్ సరికొత్త ప్రమోషనల్ స్ట్రాటజీతో ముందుకొచ్చారు. ఇందులో భాగంగా సినిమాకు సంబంధించిన ఓ స్పెషల్ డాక్యుమెంటరీ సిరీస్‌ను విడుదల చేయనున్నారు.

మొత్తం నాలుగు ఎపిసోడ్‌లుగా రానున్న ప్రమోషన్ సిరీస్‌లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న, దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ స్వయంగా పాల్గొననున్నారు. సినిమా గురించి, ఆ కథ వెనుక ఉన్న ఎన్నో ఆసక్తికరమైన విషయాలను వారు ఇందులో పంచుకోనున్నారు. ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన పూర్తి వివరాలను మేకర్స్ ఇంకా వెల్లడించలేదు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తోంది. వివాహం తర్వాత విజయ్, రష్మిక కలిసి నటించిన తొలి చిత్రమిదే. దసరా కానుకగా అక్టోబర్ 16న థియేటర్లలో ఈ మూవీ భారీ స్థాయిలో విడుదల కానుంది.

## సూరి డ నివిన్ పులె నటించిన సంచారి అక్టోబర్ 1న గ్రాండ్ రిలీజ్ !!!

నివిన్ పౌలీ, సూరి, అంజలి ప్రధాన పాత్రల్లో నటించిన తమిళ సినిమాను తెలుగులో ‘సంచారి’ పేరుతో డబ్ చేసి రిలీజ్ చేయనున్నారు.

సంచారి సినిమాను కలర్స్ అండ్ క్లాప్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఎం.సుబ్బారెడ్డి ఈ సినిమాను తెలుగులో గ్రాండ్ గా అక్టోబర్ 1న విడుదల చేస్తున్నారు.

ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది, ఇటీవల విడుదలైన మందాడి సినిమాతో సక్సెస్ సాధించిన సూరి అలాగే బెతలహెమ్  కుటుంబ యూనిట్ సినిమాతో సంచలన విజయం సాధించిన నివీన్ పులె ఈ సినిమాలో నటించడం విశేషం

రొమాంటిక్ సైకాలాజికల్ థ్రిల్లర్ నేపథ్యం లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది తమిళ్ లో తంగ మీన్కల్, తారమణి, పెరంబు వంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రామ్ ఈ సినిమాను డైరెక్ట్ చేశాడు, యువన్ శంకర్ రాజా ఈ సినిమాకు సంగీతం అందించారు.



## అణిచివేత పై పోరాటం.. నాని ‘ప్యారడైజ్’పై కేటీఆర్ రివ్యూ..

నాని



కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ ‘ది ప్యారడైజ్’.  ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వీక్షించారు. శనివారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ 35ఎఎ థియేటర్‌లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిలత కలిసి సినిమాను వీక్షించారు. అనంతరం ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

“అస్థిత్వం కోసం ఆరాటం, అణిచివేత పై పోరాటం. సందర్భం వస్తే గడ్డిపోచలు కూడా గడ్డపారలుగా మారుతాయి అనే సందేశాన్ని అందించిన తమ్ముడు శ్రీకాంత్ ఓదెల కి హృదయపూర్వక అభినందనలు కథానాయకుడి పాత్రలో జీవించిన మిత్రుడు నానికి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు. తమ్ముడు ప్రియదర్శికి ప్రత్యేక అభినందనలు “చావు నోట్లో తల పెట్టయినా.. మీకు గుర్తింపు తెస్తా!!’ ప్యారడైజ్ సినిమాలో కేసీఆర్‌ను పోలిన ఎమ్మెల్యే శంకరన్న పాత్రకు సంబంధించిన సన్నివేశాలు తెరపై కనిపించగానే అరుపులు, కేకలతో థియేటర్ ఊగిపోయింది. తెరపై ఆ సన్నివేశాలు వస్తున్నప్పుడు కేటీఆర్ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. సినిమా అనంతరం థియేటర్ బయట కేటీఆర్ మాట్లాడుతూ..  ఒక సమాజంపై అణిచివేత జరిగినప్పుడు ఒక నాయకుడు వచ్చి పోరాటం చేసి గుర్తింపు తెచ్చిన కథకి చక్కటి దృశ్య రూపం ఇచ్చారని అన్నారు. తెలంగాణ, యాస, భాషతో సినిమాను తీర్చిదిద్దిన విధానం బాగుందన్నారు.

## ‘రామాయణ’ న్యూ పోస్టర్ రిలీజ్.. యశ్‌ను ఎంపిక చేసుకోవడానికి కారణమిదే!

**బాలీవుడ్ దర్శకుడు నితేశ్ తివారీ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న చిత్రం ‘రామాయణ’  తాజాగా ఈ సినిమాకి సంబంధించిన కొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అడవిలో వనవాసం చేస్తున్నప్పటి నేపథ్యంతో ఉన్న ఈ పోస్టర్‌లో.. శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ సీతాదేవిగా సాయి పల్లవి , లక్ష్మణుడిగా రవి దూబే ఆకట్టుకుంటున్నారు.**

**ఈ సినిమాలో రావణుడిగా కన్నడ సూపర్ స్టార్ యశ్ (ఘంప్త) నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మూవీ ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొన్న నిర్మాత నమిత్ మల్హోత్రా.. యశ్ ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “దురాశ, అధికారంపై కాంక్ష పెరిగినప్పుడు మనిషి తనలోని మంచితనాన్ని, జాలిని కోల్పోతాడు. రావణుడు అలాంటి ప్రతికూల శక్తికి ప్రతీక. అందరూ ద్వేషించే ఆ పాత్రను చేసేందుకు ఎంతో ధైర్యం కావాలి. యశ్ కేవలం నటుడిగానే కాకుండా ఓ నిర్మాత రూపంలో ప్రాజెక్టుకు వెన్నెముకలా నిలబడ్డారు. యశ్ లేకుండా ‘రామాయణ’ ప్రయాణం అసంపూర్ణం” అని ఆయన పేర్కొన్నారు.**

**ఈ ప్రచార కార్యక్రమంలో ప్రముఖ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ (జిమ్మీ డోనాల్డ్‌సన్) కూడా పాల్గొన్నారు. ఆయనతో కలిసి ‘యాంగ్రీ బర్డ్స్ 3’ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు నమిత్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఇక భారీ అంచనాలతో రూపొందుతున్న ‘రామాయణ పార్ట్-1’ 2026 దీపావళి కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.**




## స్టార్ ప్రొడ్యూసర్ ఏఎం రత్నం అతిథిగా ఘనంగా శ్రీ నందు “కాసు” మూవీ గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్



యంగ్ టాలెంటెడ్ హీరో శ్రీ నందు నటిస్తున్న కొత్త సినిమా “కాసు”. ఈ చిత్రంలో ఇందుకుమార్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాను ఎ.కె.ఆర్. డ్రీమ్ పిక్చర్స్ ఎల్ఎల్ పీ బ్యానర్ పై ఇందు కుమార్, నరేంద్ర కొండ నిర్మిస్తున్నారు. పి.ఎస్. హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. స్టార్ ప్రొడ్యూసర్ ఏఎం రత్నం అతిథిగా శనివారం సాయంత్రం హైదరాబాద్ లో “కాసు” సినిమా గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో

వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ అఖిల్ మాట్లాడుతూ – ఈ సినిమాలో వీఎఫ్ఎక్స్ ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. దురాశ, నీతి వంటి అంశాలతో కథ సాగుతుంది. ఈ చిత్రానికి వర్క్ చేసే క్రమంలో ప్రొడ్యూసర్స్ నుంచి పూర్తి సహకారం లభించింది. ఈ సినిమాలో వీఎఫ్ఎక్స్ మిమ్మల్ని బాగా ఆకట్టుకుంటాయి. అన్నారు.

ఎడిటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ – ఇది నాకు ఎడిటర్ గా ఫస్ట్ మూవీ. ఈ కథ మొత్తం చదివాను. చాలా మంచి స్టోరీతో సినిమా చేస్తున్నారు. ఈ మూవీ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది. అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్ విహారి మాట్లాడుతూ – తెలుగు సినిమాను మరింత ముందుకు తీసుకెళ్లే చిత్రమిది. ఇలాంటి మంచి చిత్రానికి మ్యూజిక్ పరంగా ఎంత కాంట్రిబ్యూట్ చేయాలో అంత నా ద్వారా చేశాను. నందుతో నేను వర్క్ చేస్తున్న రెండో చిత్రమిది. ఈ సినిమా టీమ్ అందరికీ మంచి పేరు తీసుకొస్తుంది. అన్నారు.

ప్రొడ్యూసర్ నరేంద్ర కొండ మాట్లాడుతూ – ఈ చిత్రంలో ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చూపిస్తున్నాం. ప్రేమలో ఉన్న ఒక జంట మధ్య డబ్బు విషయంలో దురాశ అనేది మొదలైతే ఆ రిలేషన్ కు, వారి ప్రేమకు ఎలాంటి ఇబ్బందులు వస్తాయి అనేది మా మూవీలో ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించారు మా డైరెక్టర్ హర్షవర్ధన్. ఆశ, దురాశ, ప్రేమ, డబ్బు పట్ల వ్యామోహం..ఇలాంటి హ్యూమన్ ఎమోషన్స్ అన్నీ కలిస్తే చివరకు కథ ఎలాంటి మలుపులు తిరుగుతుంది అనేది ఈ కాసు చిత్ర నేపథ్యం. కథలోని అంశాలన్నీ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా మా మూవీలో ఉంటాయి. నందు, ఇందుకుమార్ చాలా బాగా నటించారు. ప్రశాంత్ మ్యూజిక్ మా సినిమాకు ఆకర్షణగా నిలుస్తుంది. అన్నారు.

డైరెక్టర్ పి.ఎస్.హర్షవర్ధన్ మాట్లాడుతూ – ఈ రోజు మా మూవీ ఈవెంట్ కు అతిథిగా వచ్చిన ఎఎం రత్నం గారికి థ్యాంక్స్. ఆయనకు నేను పెద్ద అభిమానిని. మా ప్రొడ్యూసర్స్ నరేంద్ర గారు, ఇందు గారి సపోర్ట్ తో ఈ సినిమా చేస్తున్నాం. ఈ సినిమా కార్డ్ లో పిక్చర్‌శపైత్యం అని వేసుకున్నాను. కథ రాస్తున్నప్పుడే అలా అనిపించింది. హిల్ స్టేషన్ బ్యాక్ డ్రాప్ లో సాగే బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ఇది. ఈ సినిమా నుంచి మరిన్ని అప్డేట్స్ ఇస్తాం. ఒక్కో క్యారెక్టర్ కు ఒక్కో గ్లింప్స్ రిలీజ్ చేయాలనుకుంటున్నాం. కాసు మూవీ వరల్డ్ లోకి మీరంతా వస్తారని నమ్ముతున్నాం. ఈ కథ రాశాక నేను కలిసిన ఒకే ఒక్క హీరో నందు. ఆయన కథ మూడు గంటలు విని చాలా బాగుందని చెప్పారు. నా ఫస్ట్ మూవీ హీరో కాబట్టి నందును మర్చిపోలేను. నాకు సపోర్ట్ గా నిలబడి ప్యాషనేట్ గా వర్క్ చేసిన టీమ్ అందరికీ థ్యాంక్స్. అన్నారు.

అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ ఏఎం రత్నం మాట్లాడుతూ – ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాం. గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ చూస్తుంటే సక్సెస్ మీట్ లా అనిపిస్తోంది. సినిమా మేకింగ్ లో మీరు సంతృప్తి చెందేవరకు రాజీ పడొద్దు. నేను నా మొదటి సినిమా కర్తవ్యం నిర్మిస్తున్నప్పుడు ఆ మూవీ క్లైమాక్స్ షూట్ చేశాక నాకు సంతృప్తి కలగలేదు. ఒక పోలీస్ ఆఫీసర్ నేరస్తులను అరెస్ట్ చేసింది అంతేనా, ఇంకా ఏదో చెప్పాలి సొసైటికి అని మళ్లీ రైటర్స్ ను పట్టుకుని క్లైమాక్స్ చేయించి, షూట్ చేశాం. ఆ సినిమా జాతీయ స్థాయిలో పెద్ద విజయం సాధించింది. నా కెరీర్ లో చిన్న చిత్రంగా మొదలుపెట్టింది 7జి బృందావన్ కాలనీ. ఆ సినిమా గురించి నాకు ఇప్పటికీ ఫోన్స్ వస్తుంటాయి. అదొక కల్ట్, ఎపిక్ మూవీ. ఆ సినిమా సీక్వెల్ ఇప్పుడు చేస్తున్నాం. నేను పెద్ద పెద్ద చిత్రాలు నిర్మించాను. ఏ సినిమా చేసినా మొదటి చిత్రంలా భావించి నిర్మిస్తా. మీరూ అలాగే చేయాలని సలహా ఇస్తున్నా. సినిమా బాగా వచ్చింది అనుకోకుండా బాగా వచ్చేదాకా చేయండి. అన్నారు.

హీరోయిన్, ప్రొడ్యూసర్ ఇందుకుమార్ మాట్లాడుతూ – మా కాసు మూవీ ఎలా ఉంటుంది, మీ కాసులకు ఎంత న్యాయం చేస్తుంది అనేది ముందు ముందు తెలుసుకుంటారు. ఒక పల్లెటూరి నుంచి వచ్చిన అమ్మాయిని నేను. సొసైటీ గురించి ఏమీ తెలియదు. యాంకరింగ్ తో మొదలుపెట్టి ఈ రోజు నిర్మాతగా, హీరోయిన్ గా మీ ముందుకు వస్తున్నా. నేను ఏది చేసినా సంతోషించేది మా నాన్నగారు. ఆయన పేరు మీదే మా మూవీ బ్యానర్ పెట్టుకున్నాను. యాంకరింగ్ కాదు ఇంకా ఏదో చేయాలనే తపనలో ఉన్నప్పుడు హర్షవర్ధన్ ఒక స్టోరీ చెప్పాడు. ఈ కథ ఎంత బాగా నచ్చిందంటే వెంటనే ఏమీ ఆలోచించకుండా బ్యానర్ లాంఛ్ చేశాము. మా ప్రొడ్యూసర్ నరేంద్ర కొండ గారు నాకు ఆ వెంకటేశ్వరస్వామి అని భావిస్తా. నందు బలమైన స్టోరీస్ ఎంచుకుంటాడని అంటారు. కానీ కాసు స్టోరీనే ఆయనను ఎంచుకుంది. ఈ కథలో మరో హీరో ఉంది. అదే మాన్ స్టర్. దాన్ని బాగా చూపించేందుకు ప్రయత్నించాడు మా వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ అఖిల్. మా కాసు నుంచి ఏ అప్డేట్ వచ్చినా మిమ్మల్ని బాగా ఆకట్టుకుంటుంది. అన్నారు.

హీరో శ్రీ నందు మాట్లాడుతూ – నాపై నమ్మకం ఉంచి ఈ చిత్రంలో జై అనే క్యారెక్టర్ ఇచ్చినందుకు మా డైరెక్టర్ హర్షవర్ధన్ కు థ్యాంక్స్ చెబుతున్నా. కాసు లాంటి ప్రపంచంలో నన్ను జై గా చూసినందుకు హ్యాపీగా ఉంది. దండోర, సైక్ సిద్ధార్థ్ తర్వాత నేను చేస్తున్న చిత్రమిది. నా కెరీర్ లో చేస్తున్న బిగ్ బడ్జెట్ మూవీ ఇది. మా ప్రొడ్యూసర్స్ ఈ సినిమాను టెక్నికల్ గా బ్రిలియంట్ గా రూపొందించడానికి ప్రయత్నిస్తున్నారు. సినిమా క్వాలిటీ మీద ఖర్చు చేస్తున్న మా ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్ చెబుతున్నా. డబ్బు సంపాదించడం చేతగాని వాళ్లే డబ్బుతో సంతోషాన్ని కొనలేం అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తుంటారు. డబ్బు మనకు కావాలి. మన వాళ్ల అవసరాలకు కావాలి. అంతే గానీ మనం జబ్బు పడేంతగా డబ్బు కోసం ఆరాటపడొద్దు. మన వాళ్లకు ఏదైనా వస్తే చూసుకునేంత ఉండాలి. డబ్బు జబ్బు కింద మారితే ఏమవుతుంది అనేదే ఈ కాసు సినిమా. ఈ సినిమా ఎంటర్ టైన్ చేస్తూనే సైకలాజికల్ గా మనకొక మంచి మెసేజ్ ఇస్తుంది. ఈ కథ విన్నాక ఈ స్టోరీలోని దురాశ అనే పాయింట్ నన్ను రెండు రోజులు వెంటాడింది. కథ విన్నాక నా దృక్పథంలోనూ మార్పులు వచ్చాయి. ఇదే ఎక్స్‌పీరియన్స్ ఆడియెన్స్ కు కూడా వస్తుందని అనుకుంటున్నా. వివిధ భాషల్లోని టాప్ యాక్టర్స్ మా మూవీలో ఉన్నారు. మా మూవీ మీ అందరికీ నచ్చుతుందని గట్టిగా నమ్ముతున్నాం. అన్నారు.

నటీనటులు – శ్రీ నందు, ఇందు కుమార్, తదితరులు

టెక్నీషియన్స్

ప్రొడక్షన్ డిజైన్ – నరహరి వర్మ
కాస్ట్యూమ్ డిజైనర్ – రోజా భాస్కర్
యాక్షన్ మాస్టర్ – రాజేశ్ లంకా
కొరియోగ్రాఫర్ – జె.డి.
ఎడిటర్ – శ్రీనివాస్ బాయినబోయిన
డీవోపీ – శ్యామ్ కె నాయుడు
మ్యూజిక్ – ప్రశాంత్ ఆర్ విహారి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – రూపేష్ మామిళ్లపల్లి
ప్రొడ్యూసర్స్ – ఇందు కుమార్, నరేంద్ర కొండ
స్క్రిప్ట్, డైరెక్షన్ – పి.ఎస్.హర్షవర్ధన్
డిజిటల్ మార్కెటింగ్ – వారే మీడియా
పీఆర్ఓ– సురేష్ (ఎస్ కే మీడియా)

# విరాట్, గిల్ సెంచరీలు..
# విండీస్‌పై భారత్ అలవోక విజయం



తిరువనంతపురం: వెస్టిండీస్‌తో తొలి వన్డే మ్యాచ్‌లో భారత్ అద్భుత విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత్ 41.4 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లను కోల్పోయి 300 చేసి విజయం సాధించింది. స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ (139లి: 88 బంతుల్లో 10 ఫోర్లు, 9 సిక్స్‌లు), కెప్టెన్ శుభ్ మన్ గిల్ (110: 108 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్స్) సెంచరీలతో అలరించారు. రోహిత్ శర్మ (32), రుతురాజ్ గైక్వాడ్ (13లి) పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్, రోస్టన్ ఛేజ్ తలో వికెట్ తీశారు. మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యం సాధించింది.

టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన విండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగులు చేసింది. జస్టిన్ గ్రీవ్స్ (101) సెంచరీ సాధించాడు. జాన్ కాంప్‌బెల్ (62), అమిర్ జంగో (58లి) హాఫ్ సెంచరీలు చేశారు. కార్టీ (13), షై హోప్ (12), రోస్టన్ ఛేజ్ (24), మాథ్యూ ఫోర్డె (7), మోతీ (4లి) పరుగులు చేశారు. భారత బౌలర్ కుల్‌దీప్ యాదవ్ (4/40) అద్భుతమైన ప్రదర్శన చేశాడు. అతడితోపాటు ప్రసిద్ధ్ కృష్ణ 2, నితీశ్ ఒక వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా కుల్‌దీప్ యాదవ్ నిలిచాడు.

**మ్యాచ్ అప్‌డేట్స్ ఇవీ..**

వెస్టిండీస్ నిర్దేశించిన 296 పరుగుల లక్ష్య ఛేదనను భారత్ 41.4 ఓవర్లలోనే పూర్తి చేసేసింది. సెంచరీ అనంతరం విరాట్ కోహ్లీ వరుస సిక్స్‌లతో బాదేశాడు. దీంతో మరో 50 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో టీమ్ఇండియా విజయం సాధించింది. భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ సెంచరీ సాధించాడు. కేవలం 74 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. కెరీర్‌లో అతడికిది 55వది కావడం గమనార్హం. ప్రస్తుతం భారత్ స్కోరు 38 ఓవర్లకు 251/2. టీమ్ఇండియా విజయానికి 72 బంతుల్లో 45 పరుగులు అవసరం.భారత జట్టు రెండో వికెట్‌ను కోల్పోయింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (110) పెవిలియన్‌కు చేరాడు. రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో జెవెల్ క్యాచ్ ఇచ్చి గిల్ ఔటయ్యాడు.దీంతో విరాట్ (83లి)తో కలిసి రెండో వికెట్‌కు నిర్మించిన 149 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ప్రస్తుతం భారత్ స్కోరు 35 ఓవర్లకు 229/2. క్రీజ్‌లో విరాట్‌తోపాటు రుతురాజ్ గైక్వాడ్ (1లి) ఉన్నాడు. టీమ్ఇండియా విజయానికి ఇంకా 90 బంతుల్లో 67 పరుగులు  కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (101లి) సెంచరీ బాదాడు. 97 బంతుల్లో శతకం పూర్తి చేశాడు. కెరీర్‌లో అతడికిది 10వ సెంచరీ. ప్రస్తుతం భారత్ స్కోరు 31 ఓవర్లకు 202/1. క్రీజ్‌లో గిల్‌తోపాటు విరాట్ కోహ్లీ (66లి) ఉన్నాడు. టీమ్ఇండియా విజయానికి 114 బంతుల్లో 94 పరుగులు అవసరం.వెస్టిండీస్‌పై భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ (63లి) అరుదైన ఘనతను సాధించాడు. వన్డేల్లో 15వేల పరుగులను చేసిన రెండో బ్యాటర్‌గా అవతరించాడు. సచిన్ తెందుల్కర్ (18,426) తర్వాత ఈ మార్క్‌ను అందుకొన్న క్రికెటర్‌గా మారాడు. అల్జారీ జోసెఫ్ వేసిన ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లను కొట్టాడు. ప్రస్తుతం భారత్ స్కోరు 29 ఓవర్లకు వికెట్ నష్టానికి 193 పరుగులకు చేరుకుంది. క్రీజ్‌లో విరాట్‌తోపాటు కెప్టెన్ శుభ్ మన్ గిల్ (95లి) ఉన్నాడు. గిల్ సెంచరీకి చేరువగా ఉన్నాడు. టీమ్ఇండియా విజయానికి ఇంకా 103 పరుగులు అవసరం.భారత ఇన్నింగ్స్‌లో సగం ఓవర్లు ముగిశాయి. విరాట్ కోహ్లీ (42లి), శుభ్‌మన్ గిల్ (83లి) దూకుడుగా ఆడుతున్నారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 85 పరుగులు జోడించారు. ప్రస్తుతం భారత్ స్కోరు 25 ఓవర్లకు 158/1. టీమ్ఇండియా విజయానికి 150 బంతుల్లో 138 పరుగులు అవసరం.విండీస్‌తో తొలి వన్డేలో భారత్ ఇన్నింగ్స్ సాఫీగా సాగుతోంది. ఇప్పటికే భారత్ స్కోరు వందకు చేరుకుంది. రోహిత్ ఔటైన తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన విరాట్ కోహ్లీ (19లి)తో కలిసి కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (55లి) విలువైన పరుగులు చేస్తున్నాడు. ఈ క్రమంలో హాఫ్ సెంచరీ కూడా పూర్తి చేసుకున్నాడు. కెరీర్‌లో అతడికిది 21వ అర్ధశతకం. ప్రస్తుతం భారత్ స్కోరు 17 ఓవర్లకు 107/1. టీమ్ఇండియా విజయానికి ఇంకా 189 పరుగులు అవసరం.భారత్ తొలి వికెట్‌ను కోల్పోయింది. రోహిత్ శర్మ (32) పెవిలియన్‌కు చేరాడు. అల్జారీ జోసెఫ్ బౌలింగ్‌లో (11.6వ ఓవర్) చివరి బంతిని రోహిత్ భారీ షాట్‌కు యత్నించాడు. కానీ, అనుకున్నట్లు వెళ్లకపోవడంతో బౌండరీ లైన్ వద్ద జెవెల్ ఆండ్రూ చేతికి దొరికిపోయాడు. దీంతో శుభ్‌మన్ గిల్ (41లి)తో కలిసి నిర్మించిన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం బ్యాటింగ్‌కు విరాట్ కోహ్లీ వచ్చాడు. ప్రస్తుతం భారత్ స్కోరు 12 ఓవర్లకు 74/1.ఆరంభంలో కాస్త ఆచితూచి ఆడిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (39లి) దూకుడు పెంచాడు. వరుసగా బౌండరీలు బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఇన్నింగ్స్ 8వ ఓవర్‌ను అల్జారీ జోసెఫ్ విసిరాడు. గిల్ 3 ఫోర్లు రాబట్టాడు. ఆ తర్వాత స్పిన్నర్ మోతీ వేసిన తొమ్మిదో ఓవర్‌లోనూ సిక్స్, ఫోర్ బాదేశాడు. ఇక రోహిత్ శర్మ (30లి) చూస్తూ ఊరుకుంటాడా? అతడూ బ్యాట్‌కు పనిజెప్పాడు. అల్జారీ జోసెఫ్ వేసిన పదో ఓవర్‌లో అద్భుతమైన సిక్స్ కొట్టాడు. తొలి వికెట్‌కు వీరిద్దరూ హాఫ్ సెంచరీ భాగస్వామ్యంతో మంచి పునాది వేశారు. ప్రస్తుతం భారత్ స్కోరు 10 ఓవర్లకు 70/0. టీమ్ఇండియా విజయానికి ఇంకా 240 బంతుల్లో 226 పరుగులు అవసరం.వెస్టిండీస్ నిర్దేశించిన 296 పరుగుల లక్ష్య ఛేదనను భారత్ ప్రారంభించింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (12లి), రోహిత్ శర్మ (16లి) ఆచితూచి ఆడుతున్నారు. ఐదో ఓవర్ తొలి బంతికి ఔటయ్యే ప్రమాదం నుంచి గిల్ బయటపడ్డాడు. ఆఫ్ సైడ్ కొట్టిన బంతిని కీమో పాల్ జారవిడిచాడు. ఇదే ఓవర్ ఐదో బంతికి రోహిత్ శర్మ ఎల్బీ అయ్యాడని భావించిన జైదెన్ డీఆర్ఎస్ తీసుకున్నాడు. కానీ, బంతి స్టంప్స్‌ను తాకడం లేదని తేలింది. ఆఖరి బంతికి ఆఫ్ సైడ్ రోహిత్ సూపర్ సిక్స్ బాదాడు. ప్రస్తుతం భారత్ స్కోరు 5 ఓవర్లకు 29/0.తొలి వన్డేలో భారత్‌కు 296 పరుగులను వెస్టిండీస్ లక్ష్యంగా నిర్దేశించింది. ఆఖరి ఓవర్‌లో నితీశ్ కుమార్ ఏడు పరుగులు ఇచ్చి వికెట్ తీశాడు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో విండీస్ 7 వికెట్ల నష్టానికి 295 పరుగులు చేసింది. జస్టిన్ గ్రీవ్స్ (101) సెంచరీ సాధించాడు. జాన్ కాంప్‌బెల్ (62), అమిర్ జంగో (58లి) హాఫ్ సెంచరీలు చేశారు. కార్టీ (13), షై హోప్ (12), రోస్టన్ ఛేజ్ (24), మాథ్యూ ఫోర్డె (7), మోతీ (4లి) పరుగులు చేశారు. భారత బౌలర్ కుల్‌దీప్ యాదవ్ (4/40) అద్భుతమైన ప్రదర్శన చేశాడు. అతడితోపాటు ప్రసిద్ధ్ కృష్ణ 2, నితీశ్ ఒక వికెట్ తీశారు.వెస్టిండీస్ ఆరో వికెట్‌ను కోల్పోయింది. స్వల్ప వ్యవధిలో వికెట్లను కోల్పోయిన ఆ జట్టును అమిర్ జంగో (28లి)తో కలిసి ఆదుకొనేందుకు రోస్టన్ ఛేజ్ (24) ప్రయత్నించాడు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నిర్మించారు. అయితే, 45వ ఓవర్ చివరి బంతికి ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతమైన డెలివరీతో ఛేజ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. దీంతో 250 పరుగుల వద్ద విండీస్ ఆరో వికెట్‌ను నష్టపోయింది. ప్రస్తుతం విండీస్ స్కోరు 45 ఓవర్లకు 250/6. ఒకే ఓవర్‌లో భారత బౌలర్ కుల్‌దీప్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు. సెంచరీ సాధించిన జస్టిన్ గ్రీవ్స్ (101)ను కుల్‌దీప్ యాదవ్ ఎల్బీ చేశాడు. తొలుత అంపైర్ నాటౌట్ ఇవ్వకపోవడంతో భారత్ డీఆర్ఎస్‌కు వెళ్లింది. చివరి సెకన్ వరకూ సమీక్ష తీసుకొనేందుకు కెప్టెన్ గిల్‌ను కుల్‌దీప్ ఒప్పించాడు. డీఆర్ఎస్‌లో (35.3వ ఓవర్) ఎల్బీగా తేలడంతో గ్రీవ్స్ పెవిలియన్‌కు చేరాడు. కుల్‌దీప్ సంబరాలు చేసుకున్నాడు. తర్వాత బంతికే జెవెల్ ఆండ్రూ (0) ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో రోహిత్ అందుకొన్నాడు. దీంతో విండీస్‌కు డబుల్ షాక్ తగిలింది. ప్రస్తుతం విండీస్ స్కోరు 36 ఓవర్లకు 198/5. క్రీజ్‌లో రోస్టన్ ఛేజ్, అమిర్ జంగో ఉన్నారు.భారత బౌలర్ కుల్‌దీప్ యాదవ్ ఖాతాలో రెండో వికెట్ పడింది. షై హోప్ (12)ను కుల్‌దీప్ ఔట్ చేశాడు. కుల్‌దీప్ బౌలింగ్‌లో (33.5వ ఓవర్) భారీ షాట్‌కు షై హోప్ ప్రయత్నించాడు. కానీ, బ్యాక్‌వర్డ్ పాయింట్ వద్ద జడేజా సులువుగా క్యాచ్‌ను అందుకొన్నాడు. దీంతో 195 పరుగుల వద్ద విండీస్ మూడో వికెట్‌ను కోల్పోయింది. అనంతరం రవీంద్ర జడేజా వేసిన ఓవర్‌లో జస్టిన్ గ్రీవ్స్ (101లి) సెంచరీ సాధించాడు. ప్రస్తుతం విండీస్ స్కోరు 35 ఓవర్లకు 198/3. క్రీజ్‌లో గ్రీవ్స్‌తోపాటు జంగో (1లి) ఉన్నాడు.వెస్టిండీస్ రెండో వికెట్‌ను కోల్పోయింది. ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో (30.1వ ఓవర్) శుభ్‌మన్ గిల్‌కు క్యాచ్ ఇచ్చి కార్టీ (13) పెవిలియన్‌కు చేరాడు. మరోవైపు ఓపెనర్ జస్టిన్ గ్రీవ్స్ (92లి) సెంచరీ దిశగా సాగుతున్నాడు. ప్రస్తుతం వెస్టిండీస్ స్కోరు 176/2 (30.1 ఓవర్లు). క్రీజ్‌లో గ్రీవ్స్‌తోపాటు షై హోప్ ఉన్నాడు.వెస్టిండీస్‌తో తొలి వన్డేలో భారత్ మొదటి వికెట్ లభించింది. కుల్‌దీప్ యాదవ్ బౌలింగ్‌లో (19.2వ ఓవర్) జాన్ కాంప్‌బెల్ (62) ఔటయ్యాడు. షాట్‌కు యత్నించిన అతడు షార్ట్ ఫైన్‌లెగ్‌లో ప్రసిద్ధ్ కృష్ణకు దొరికిపోయాడు. దీంతో 135 పరుగుల వద్ద విండీస్ తొలి వికెట్‌ను కోల్పోయింది. ప్రస్తుతం ఆ జట్టు స్కోరు 20 ఓవర్లకు 136/1. క్రీజ్‌లో జస్టిన్ గ్రీవ్స్ (66లి), కార్టీ (1లి) ఉన్నారు.భారత్‌తో తొలి వన్డేలో వెస్టిండీస్ ఓపెనర్లు జస్టిన్ గ్రీవ్స్ (61లి), జాన్ కాంప్‌బెల్ (51లి) అర్ధశతకాలు సాధించారు. తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యం నిర్మించారు. టీమ్ఇండియా బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా పరుగులు రాబడుతున్నారు. ప్రస్తుతం విండీస్ స్కోరు 17 ఓవర్లకు 118/0. ఇప్పటికే భారత్ తరఫున ఆరుగురు బౌలింగ్ వేయడం గమనార్హం. ప్రసిద్ధ్ కృష్ణ, నితీశ్ కుమార్ రెడ్డి, గుర్నూర్ బ్రార్, రవీంద్ర జడేజా, నమన్ ధీర్, కుల్‌దీప్ యాదవ్ బౌలింగ్ చేశారు.భారత్‌తో జరుగుతోన్న తొలి వన్డేలో వెస్టిండీస్ ఓపెనర్లు దూకుడుగా ఆడుతున్నారు.  పిచ్ నుంచి పెద్దగా భారత బౌలర్లకు సహకారం లభించడం లేదు. జాన్ కాంబెల్ (39లి), జస్టిన్ గ్రీవ్స్ (45లి) ఏమాత్రం ఇబ్బంది పడటం లేదు. ప్రస్తుతం వెస్టిండీస్ స్కోరు 12 ఓవర్లకు 92/0. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో వన్డే పోరుకు టీమ్ఇండియా సిద్ధమైంది. తిరువనంతపురం వేదికగా జరుగుతోన్న తొలి మ్యాచ్‌లో  శుభ్‌మన్ సేన టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌తో నమన్ ధీర్ వన్డేల్లో అరంగేట్రం చేస్తున్నాడు. మరోవైపు బరిలోకి దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ దిగుతుండటంతో.. అందరి దృష్టి వారిపైనే ఉంది.భారత్: రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్, నమన్ ధీర్, రవీంద్ర జడేజా, నితీశ్ కుమార్, గుర్నూర్ బ్రార్, కుల్‌దీప్, ప్రసిధ్ కృష్ణవిండీస్: జాన్ క్యాంప్‌బెల్, జస్టిన్ గ్రీవ్స్, కీసీ కార్టీ, షై హోప్, అమిర్ జంగూ, జెవెల్ ఆండ్రూ, రోస్టన్ చేజ్, మాథ్యూ ఫోర్డ్, గుడాకేశ్ మోటీ, అల్జారి జోసెఫ్, జేడెన్ సీల్స్





## చెస్ ఒలింపియాడ్.. భారత్‌కు రెండు పతకాలు




సమర్‌కండ్: చెస్ ఒలింపియాడ్‌లో భారత జట్లు పతకాలను సాధించాయి. పురుషుల జట్టు రజతం అందుకోగా.. మహిళా టీమ్ కాంస్యం సొంతం చేసుకుంది. దీంతో 2026 ఒలింపియాడ్‌లో రెండు విభాగాల్లోనూ పోడియం ఎక్కిన ఏకైక దేశం భారత్ కావడం గమనార్హం.

డిఫెండింగ్ ఛాంపియన్‌గా భారత్ ఫిడే 46వ చెస్ ఒలింపియాడ్ బరిలోకి దిగింది. చివరి రౌండ్‌లో హంగేరీతో భారత పురుషుల జట్టు తలపడింది. అయితే, డ్రా చేసుకోవడంతో రెండో స్థానానికే పరిమితమైంది. మరోవైపు ఆధిక్యంలో ఉన్న ఆతిథ్య దేశం ఉజ్బెకిస్థాన్ తన ప్రత్యర్థి ఉక్రెయిన్‌ను ఓడించి స్వర్ణం సొంతం చేసుకుంది. ఇక మహిళల జట్టు తన చివరి రౌండ్‌లో జార్జియాతో డ్రా చేసుకుంది. మెరుగైన టై బ్రేక్ పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకుంది. చైనా, కజకిస్థాన్ స్వర్ణ, రజతాలను సొంతం చేసుకున్నాయి.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..


# యామ డేంజర్ ముంచుకొస్తున్న ఎల్నినో ముప్పు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

ఇప్పటికే సాగు, తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్న రాష్ట్రానికి మున్ముందు మరిన్ని గడ్డు పరిస్థితులు రానున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్ నినో.. వచ్చే నెల నాటికి 'సూపర్ ఎల్ నినో'గా మారనున్నది. అది వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగనున్నది. వచ్చే ఏడాది సమ్మర్, ప్రీ-మాన్సూన్ హీట్ వేవ్ కలిసే ఉంటాయని.. సాధారణంతో పోలిస్తే పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతాయని.. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో)తో పాటు భారత్లోని 188 మంది శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. గత ఏడున్నర దశాబ్దాలలో 23 సార్లు ఎల్ నినో పరిస్థితి ఇండియాలో వచ్చిందని, అందులో 11 సార్లు మాత్రమే నీటి కొరతతో కరువు లాంటి పరిస్థితి తలెత్తిందని, ఈసారి చాలా తీవ్రమైన పరిస్థితే ఉంటుందని శాస్త్ర వేత్తలు

హెచ్చరించారు. ఈ ప్రభావం వ్యవసాయంతో పాటు అనేక రంగాలపై పడి, చివరకు ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తుందని డబ్ల్యూఎంవో పేర్కొన్నది. ప్రభుత్వాలు మేల్కొని ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని శాస్త్ర వేత్తలు

సూచించారు.

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం**

ఎల్ నినో ఎఫెక్ట్ ఇప్పటికే పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో కెనాళ్ల ద్వారా పొలాలకు నీళ్లు విడుదల చేయడం లేదు. కేవలం తాగునీటి అవసరాలకే ప్రాధాన్యం ఇస్తామని ప్రభుత్వాలు పేర్కొన్నాయి. ఖరీఫ్ వ్యవసాయం సాధారణం కంటే తగ్గడంతో నవంబర్ చివరి నాటికి గ్రామీణ ఆర్థిక ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అది గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి మీద ప్రభావం చూపుతుందని, రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని భావిస్తున్నారు. ఇప్పటికే ఎల్ నినో కారణంగా వ్యవసాయ



అవసరాలకు 24 గంటల కరెంట్ సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీలైనంత వరకు అధిగమించే ప్రయత్నాలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శాసన మండలి వేదికగా పేర్కొన్నారు. జల విద్యుత్ ఉత్పత్తి దాదాపుగా నిలిచిపోయిందని, కేవలం థర్మల్ కరెంట్తోనే నెట్టుకురావాల్సి వస్తున్నదని.. దీనికి తోడు వాతావరణం వేడెక్కడంతో సమ్మర్ తరహాలో వినియోగం గరిష్ట స్థాయికి చేరుకున్నదని తెలిపారు.

**రబీపై ఆశల్లేవ్**

సూపర్ ఎల్ నినో వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగనుండడం.. ఆ తర్వాత వచ్చే సమ్మర్ వేడి, దాని వెన్నంటే వచ్చే నైరుతి రుతుపవనాల పై నెగెటివ్ ప్రభావంతో దాదాపు సంవత్సరం వరకు ఇదే పరిస్థితి వెంటాడనున్నది. దీంతో వచ్చే సమ్మర్లో వడగాలులు మరింత తీవ్రం కానున్నాయి. ఆగస్టులో 16% లోటు వర్షపాతం ప్రభావం సెప్టెంబర్లోనూ కంటిన్యూ అయ్యి ఖరీఫ్పై మరింత ప్రతికూల ప్రభావం చూపనున్నది. పంటల దిగుబడులు, గ్రామీణ రాబడిని దెబ్బతీసే ప్రమాదముంది. రబీ సాగు సైతం ఈసారి ప్రశ్నార్థకమే. ఖరీఫ్ డీలాపడిన రైతులకు రబీ మీద పెద్దగా ఆశల్లేవ్. మహారాష్ట్రలోని మరాఠ్వాడాలో 40% వర్షపాత లోటుతో పరిస్థితి దారుణంగా మారిందని శాస్త్రవేత్తలు గుర్తుచేశారు. అందుకే ఖరీఫ్ పప్పుధాన్యాల దిగుబడి సగానికి పైగా తగ్గిందని 'కరెంట్ సైన్స్' స్టడీలో తేలింది. ఎల్ నినో ముప్పుతో ఆహార భద్రత కూడా ప్రభావితం కానున్నందున ప్రభుత్వాలు తక్షణమే కరువు నిరోధక చర్యలు చేపట్టాలని,



రైతులకు పంట సలహాలు ఇవ్వాలని, ముందస్తు సహాయక చర్యలు అందించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇటీవల సూచించారు.

**పడిపోయిన సగటు వర్షపాతం**

ఎల్ నినో కారణంగా నైరుతి రుతుపవనాల ప్రభావం దాదాపు లేకుండా పోయిందని, కేవలం అల్పపీడనం కారణంగా అప్పుడప్పుడూ వర్షాలు కురుస్తున్నాయని భారత వాతావరణ కేంద్రం రెండు నెలల క్రితమే స్పష్టం చేసింది.

ప్రపంచ వాతావరణ సంస్థ ఇటీవల రూపొందించిన నివేదికలో ఆగస్టు నెలలో భారత్లో సగటున 16% వర్షపాతం తగ్గినట్లు పేర్కొన్నది. దక్షిణాది రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాల వానలే దాదాపు లేవని వివరించింది.

రానున్న రోజుల్లో ఎల్ నినో పరిస్థితి మరింత తీవ్రమై 'యామ డేంజర్ ఎల్ నినో'గా మారనున్నందున సాధారణం కంటే ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు కానున్నట్లు తెలిపింది. ఈ మార్పులు వచ్చే ఏడాది వరకూ కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది.

ఈసారి ఎల్ నినో పరిధి పెద్దగానే ఉండబోతున్నదని వెల్లడించింది. గత 50 ఏండ్లలో వచ్చిన ఎల్ నినోలతో పోలిస్తే ఈసారి తీవ్రమైనదేనని చెప్పింది.

రాబోయే నెలల్లో పరిస్థితి తీవ్రంగా ఉంటుందని 'స్కై మెట్' వైస్ ప్రెసిడెంట్ మహేశ్ పలావత్ తెలిపారు. ఈశాన్య రుతుపవనాలను కూడా ఎల్ నినో ప్రభావితం చేయవచ్చన్నారు. ఈసారి శీతాకాలం కూడా 'వెచ్చగా' ఉంటుందని పేర్కొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

**తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన మహనీయుడు**

అమ్మనబోలు (నల్లగొండ), ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:





ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడు, పద్మశాలి చేనేతల ఆత్మబంధువు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని వక్తలు కొనియాడారు.

ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకుని అమ్మనబోలు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి గ్రామ సర్పంచ్ కొంపల్లి సైదులు, గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ సైదులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. పద్మశాలి కుల బాంధవులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఒంటిపాక లింగస్వామి, ఉపసర్పంచ్ దండు సునీత మల్లేష్, వార్డు సభ్యులు సూల ప్రసాద్, తెలంగాణ చేనేత ఐక్య వేదిక నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోచం వెంకటేశ్వర్లు, కొమ్ము యాదగిరిగౌడ్, లవకుమార్, సురుగు కుమారస్వామి, బోడ అనిత, ఎస్కే వలి, ఎలుక శిరీష, రాపోలు సంతోష్, దేవాలపల్లి మల్లేష్, ఏలే సోమనందం, భోగ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ దేశభక్తుడు మాత్రమే కాదు - గొప్ప హేతువాది

యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:

భారతదేశ దాస్య శృంఖలాలను తెంచడానికి నవ్వుతూ ఉరికొయ్యను ముద్దాడిన మహావీరుడు షహీద్ భగత్ సింగ్. సెప్టెంబర్ 28 ఆయన జయంతి. భగత్ సింగ్ అనగానే మనకు ఆయన ధైర్యసాహసాలు, వీరత్వం, అంతులేని దేశభక్తి మాత్రమే గుర్తుకొస్తాయి. కానీ, ఆయన కేవలం ఒక సాయుధ పోరాట యోధుడు మరియు భారత స్వాతంత్ర సమరంలో ప్రముఖ ఉద్యమకారుడు మాత్రమే కాదు... ఆయనలో ఒక గొప్ప మేధావి, సామాజిక తత్వవేత్త, ప్రగతిశీల హేతువాది ఉన్నారని చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

గ్రుడ్డి నమ్మకాలపై గర్జన - "నేను ఎందుకు నాస్తికుడిని అయ్యాను అనే పుస్తక రచన:

లాహోర్ జైలులో ఉరిశిక్ష కోసం ఎదురుచూస్తున్న ఆఖరి రోజుల్లో భగత్ సింగ్ రాసిన నేను ఎందుకు నాస్తికుడిని అయ్యాను అనే పుస్తకం ఆయన మేధోమథనానికి, హేతువాద దృక్పథానికి సజీవ సాక్ష్యం. దేవుడు, మతం, కర్మ సిద్ధాంతం పేరుతో ప్రజలను మభ్యపెట్టి, అణచివేతను సహించేలా చేస్తున్న వ్యవస్థను ఆయన తీవ్రంగా వ్యతిరేకించాడు. ఒక దేశం స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవాలంటే కేవలం వలస



పాలకుల నుంచి విముక్తి లభిస్తే సరిపోదని, మతం, మూఢనమ్మకాల మానసిక బానిసత్వం నుంచి కూడా ప్రజలకు విముక్తి కలగాలని ఆయన బలంగా నమ్మాడు.

ప్రశ్నించడమే ప్రగతికి మూలం: పాత నమ్మకాలను గ్రుడ్డిగా అంగీకరించడం మానసిక బానిసత్వం. విమర్శనాత్మక ఆలోచన , ప్రశ్నించే తత్వం లేని సమాజం ఎప్పటికీ అభివృద్ధి చెందదు" అని భగత్ సింగ్ స్పష్టం చేశాడు. ఎవరైనా ఒక విషయాన్ని చెబితే, అది తరతరాలుగా వస్తున్న ఆచారమైనా సరే, దానిని తర్కంతో విశ్లేషించిన తర్వాతే అంగీకరించాలని ఆయన యువతకు పిలుపునిచ్చాడు.

నేటి సమాజానికి భగత్ సింగ్ స్ఫూర్తి: శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం అంతరిక్షాన్ని జయిస్తున్న ఈ రోజుల్లో కూడా, మన సమాజం ఇంకా కుల, మత జాడ్యాల్లో, మూఢనమ్మకాల చీకట్లలో మగ్గుతుండటం బాధాకరం. బాబాలు, దొంగ స్వాములు, జ్యోతిష్యం, వాస్తు, చేతబడుల పేరుతో అమాయక ప్రజలు మోసపోతూనే ఉన్నారు. గ్రహణాల పేరుతో భయాలు, పిల్లి ఎదురైతే అపశకునం లాంటి అర్థం లేని నమ్మకాలు ఇంకా ప్రజల మెదళ్లను తొలిచేస్తున్నాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో భగత్ సింగ్ హేతువాద భావజాలం నేటి యువతకు అత్యంత ఆవశ్యకం. యువత కేవలం ఆయన చిత్రాన్ని తమ టీ-షర్టులపై వేసుకుంటే సరిపోదు, ఆయన ప్రగతిశీల ఆలోచనలను మెదడులో నింపుకోవాలి. మూఢనమ్మకాల నిర్మూలన సంఘం తరపున యువతకు నేను చేసే విజ్ఞప్తి ఒక్కటే.. ప్రతి విషయాన్ని శాస్త్రీయ కోణంలో చూడండి. సమాజంలో వేళ్లూనుకుపోయిన అశాస్త్రీయ విధానాలను సాహసోపేతంగా ప్రశ్నించండి. సైంటిఫిక్ టెంపర్ (శాస్త్రీయ దృక్పథం) అలవర్చుకున్న నాడే భగత్ సింగ్ కలలు కన్న నిజమైన నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. జోహార్ భగత్ సింగ్! మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం తెలంగాణ రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రెటరీ గుర్రాల నాగరాజు.

## 28న చేపట్టనున్న నిరసన ర్యాలీని విజయవంతం చేయండి :

**- ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్**

హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27



కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ ఈ నెల 28న హైదరా బాద్ లో నిర్వహించ తలపెట్టిన భారీ నిరసన ర్యాలీని విజయ వంతం చేయాలని ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు. తె లంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహే ష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్ర మంలో తెలంగాణ ప్రదేశ్ మహి ళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబె ల్లి స్వర్ణక్క ఆదేశాలతో నిర్వహిం చనున్న ఈ ఆందోళన కార్యక్రమా నికి మహిళా కాంగ్రెస్ నాయకు రాళ్లు భారీ సంఖ్యలో పాల్గొని కా ర్యక్రమాన్ని విజయవంతం చేయ వలసిందిగా వారు కోరారు. ఏఐ సీసీ, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ఆదేశాల మేరకు ఈ నెల 28వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు ట్యాంక్ బండ్ --లిబర్టీ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యా లీ ప్రారంభమై రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు కొనసాగుతుందని ఆమె తెలిపా రు. అనంతరం ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించ నునట్లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యద ర్శులు, కార్యదర్శులు, జిల్లాలోని అన్ని డివిజన్లకు చెందిన మహి ళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## విద్యతోపాటు విలువలు నేర్పాలి

**విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి**
**127 పాఠశాలల కరెస్పాండెంట్లు, ఉపాధ్యాయులకు సత్కారం**
**ముఖ్య అతిదులుగా విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి**

యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు 27/ట్రైనెట్ న్యూస్:







విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, దేశభక్తిని నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. భువనగిరిలోని సుమంగళి ఫంక్షన్హాల్లో ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేష్గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు ఆధ్వర్యంలో ఆదివారం గురుపూజోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 127 పాఠశాలల ప్రతినిధులకు సన్మానం జిల్లాలోని 17 మండలాలకు చెందిన 127 పాఠశాలల కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించాలని, విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రశ్నించే తత్వం, నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు. బడ్జెట్ పాఠశాలల కరస్పాండెంట్ల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, ట్రస్మా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, గాదె సోమిరెడ్డి, జిల్లా కోశాధికారి వంగూరి పాండు, గౌరవ సలహాదారు మిర్యాల దుర్గప్రసాద్, పట్టణ అధ్యక్షుడు కాటా చిన్నప్ప, ప్రధాన కార్యదర్శి యాదయ్య, రంగారావు, భాగ్యలక్ష్మి, మంజుల, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## 'శుద్ధీకరణ' ప్రక్రియఎస్సీ, ఎస్టీ సమాజానికి అవమానకరం

**ఎంపీ మల్లు రవి**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

ఆగస్టు 8న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్వహించిన సభ తర్వాత రామ్ సేన సభ్యులు చేసిన ఈ 'శుద్ధీకరణ' ప్రక్రియ కేవలం ఖర్గే కి మాత్రమే కాకుండా, మొత్తం ఎస్సీ/ఎస్టీ సమాజానికి ఇది అవమానకరం అని ఎంపీ మల్లు రవి అన్నారు. ఉత్తరాఖండ్ లోని బీజేపీ ప్రభుత్వం మొదట ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ (ఖీ×=) నమోదు చేయడానికి నిరాకరించింది. కాంగ్రెస్ ఎంపీలు న్యూఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ముందు నిరసన ప్రదర్శన చేసిన తర్వాతే హల్ద్వానీ పోలీసులు ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ వివక్షకు బీజేపీ మద్దతు ఇస్తుంది. అందుకే ఈ ఘటనను ఉత్తరాఖండ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బహిరంగంగా సమర్థించారు. ప్రజల మధ్య కులాల ప్రాతిపదికన విభేదాలు సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ఇంత పెద్ద వివక్షా పూరిత ఘటన జరిగినప్పటికీ ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఈ ఉదంతాన్ని ఖండించలేదని ఎంపీ వాపోయారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశంలో ఇంకా కుల వివక్ష కొనసాగితే, కేంద్ర ప్రభుత్వం చెప్తున్న 'వికసిత్ భారత్ 2047' కల సాధించలేమని ఎంపీ మల్లు రవి అన్నారు.

## అవయవ దానంతో ఆదర్శంగా నిలిచిన దీప్తి రెడ్డి



హైదరాబాద్, 26-9-2026: వ్యాపారవేత్త మడుగుల దీప్తి రెడ్డి రెండు రోజుల క్రితం తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, వైద్యులు తాజాగా ఆమెను బ్రెయిన్ డెడ్గా ప్రకటించారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు అవయవ దానానికి సమ్మతి తెలపడంతో, విరాట్ ఫౌండేషన్ సహకారంతో జీవన్దాన్ ద్వారా అవసరమైన అధికారిక ప్రక్రియను వైద్యులు చేపట్టారు.

దీప్తి రెడ్డి 2026 జూన్ 18న అవయవ దానానికి ప్రతిజ్ఞ చేసిన సందర్భంగా తీసిన చిత్రాన్ని విరాట్ ఫౌండేషన్ అధ్యక్షుడు యష్ వీరగోని పంచుకున్నారు.



తీవ్రమైన దుఃఖ సమయంలోనూ దీప్తి రెడ్డి ఆకాంక్షను గౌరవిస్తూ అవయవ దానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యుల నిర్ణయం ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు."ఒక కుటుంబానికి ఇది తీరని లోటు. కానీ మరికొంతమంది జీవితాల్లో వెలుగునింపే నిర్ణయానికి ముందుకొచ్చిన దీప్తి రెడ్డి కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. అవయవ దానం ద్వారా ఇతరులకు జీవితం అందించడం సమాజానికి గొప్ప సందేశం" అని యష్ వీరగోని తెలిపారు. అవయవ దానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలని, మరెందరో ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విరాట్ ఫౌండేషన్ కోరింది.

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం

సోమవారం సెప్టెంబర్ 28,2026
www.trinetnews.com

## ఘనంగా ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ ప్రధమ వార్షికోత్సవ వేడుకలు

**పాల్గొన్న ప్రముఖులు**

ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ ప్రధమ వార్షికోత్సవ వేడుకలు ఎస్ఎస్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ చైర్మన్ ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణులు శివ నరసింహన్ తంత్రి మాట్లాడుతూ.. భక్తి, సేవా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక రంగంలో విశేష సేవలందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ వేడుకలకు గ్రూప్ సభ్యులు, ఆధ్యాత్మిక వేత్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## ఘనంగా గుర్రం జాషువా జయంతి




గ్రామీణ హృదయాల్లో కొలువైన కవికోకిల గుర్రం జాషువా అందరికీ ఆదర్శప్రాయుడని నెల్లూరు నగర మేయర్ దేవరకొండ సుజాత పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నెల్లూరు లోని మినీ టౌనుహాలు నందు గుర్రం జాషువా జయంతి సందర్భంగా కవిసమ్మేళనం, గుర్రం జాషువా స్మారక పురస్కార ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. పురస్కార గ్రహీతలు నాగారెడ్డి విజయ నిర్మల, మీసాల వజ్రమ్మ, ఎమ్. రఘునాథ్ రెడ్డి, కాదంబరి కృష్ణ ప్రసాద్, కువ్వారపు నాగేశ్వరరావు, ఇసనాక దయాకర్ రెడ్డి, డాక్టర్ కుడారి తిరుపాలు, దిండుపాటి జితేంద్ర, దొడ్డోజు విజయ నిర్మల, పాశం కోటేశ్వరమ్మ లను ఘనంగా అవార్డుతో సత్కరించారు. ఈకార్యక్రమంలో షేక్ రియాజ్ భాష, అందే శ్రీనివాసులు, కె.మురళీమోహన్ రాజు, డాక్టర్ చీదరాల చెన్నయ్య, రవి గోగులపల్లి, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న వారికి ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,27.
నగరంలోని రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతులు మరియు ఆకలితో ఉన్న నిరుపేదలను గుర్తించి వారికి ఆహారం అందించాము. ఆహార పంపిణీ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు రణధీర్ గౌడ్, అగస్య తదితరులు పాల్గొన్నారు.
వై. సంజీవ కుమార్
ఫౌండర్ ః ప్రెసిడెంట్
స్కై ఫౌండేషన్






## 'స్వరనీరాజనం' ఎస్. జానకి, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం స్మృతిలో అపూర్వ సంగీత విభావరి

హైదరాబాద్,రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబరు 27:
'నైటింగేల్ ఆఫ్ సౌత్ ఇండియా' ఎస్. జానకి, 'గాన గంధర్వుడు' ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం స్మృతికి స్వరనీరాజనం అర్పిస్తూ.. ప్రముఖ సంస్థ రిషి మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఏఏఏ స్టూడియోలో 12 గంటలపాటు అద్భుతమైన సంగీత విభావరి నిర్వహించారు. సుమారు 35 మంది ప్రముఖ గాయనీ, గాయకులు పాల్గొని, బాలు--జానకి ఆలపించిన 100కు పైగా అపురూపమైన సినీ గీతాలను ఆలపించి సంగీతాభిమానులను అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, ప్రముఖ హాస్య నటులు బాబుమోహన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్, హెచ్ఎండిఏ అధికారి దొనేపూడి చక్రపాణి, ప్రముఖ గాయకుడు త్రినాథరావు, మేడిది వెంకటేశ్వరరావు, దేవులపల్లి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలు--జానకి ఆలపించిన ఎన్నో వేల గీతాలు శ్రోతల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి మధుర గాన సంపద అజరామరంగా నిలిచిపోతుందని కొనియాడారు.
కార్యక్రమంలో ప్రముఖ సినీ నేపథ్య గాయకులు, హీరో సాందీప్ కు జానకి ఆత్మీయ బంధువు మిత్రా ఈవెంట్స్ నిర్వాహకులు శ్రీ హరే రాము అతిథుల చేతుల మీదుగా సంగీతాభిమానుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.
కార్యక్రమంలో వెంకట్ , ఉదయ్ భాస్కర్, వై. సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ గోర్తి, గోవిందాచార్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు



అతిథులు రిషి మ్యూజికల్ ఈవెంట్స్ అధినేత్రి అక్కిరాజు యోగితా ప్రభంజన్ ను అభినందించారు.

## మణికొండలో చెడ్డీ గ్యాంగ్ కలకలం



నెక్నాంపూర్ (హైదరాబాద్): నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధి మణికొండ ప్రాంతంలో చెడ్డీ గ్యాంగ్ సంచారం కలకలం రేపింది. నెక్నాంపూర్‌లోని ఫ్లోటిల్లా అపార్ట్‌మెంట్ వెనుక చెరువు వైపున ఉన్న ఫెన్సింగ్‌ను కత్తిరించి.. సుమారు ఆరుగురు దొంగలు లోపలికి చొరబడ్డారు. సీ బ్లాక్‌లోని మెట్ల మార్గం ద్వారా ఓ ఫ్లాట్‌లోకి వెళ్లి విలువైన వస్తువులను అపహరించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించిన అపార్ట్‌మెంట్‌లోని ఓ వ్యక్తి వారిని ప్రశ్నించగా.. దురుసుగా ప్రవర్తించి ఆయుధాలతో దాడికి యత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ.. నిందితుల కదలికలను గుర్తించే పనిలో ఉన్నారు. నెక్నాంపూర్, అల్కాపూర్ టౌన్‌షిప్ పరిసరాల్లో రాత్రి వేళ పెట్రోలింగ్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.

## కేసీ కాలువలో విద్యార్థి గల్లంతు



కర్నూలు నగరంలోని కేసీ కాలువలో ఏడో తరగతి విద్యార్థి గల్లంతయ్యాడు. లక్ష్మీదేవి, రత్నం దంపతుల పెద్ద కుమారుడు అభివర్ధన్ (12) తన స్నేహితులతో కలిసి వినాయక ఘాట్ వద్ద ఉన్న కేసీ కాలువలో ఈతకు వెళ్లాడు. కాలువలో గుర్రపు డెక్క ఎక్కువగా ఉండడంతో విద్యార్థి గల్లంతయ్యాడు. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు కేసీ కాలువ వద్దకు చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మూడో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. కేసి కాల్వకు నీరు విడుదలైన రోజే విద్యార్థి గల్లంతు కావడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

# మేము ఓట్లను చోరీ చేయం.. ప్రజల మనసులను గెలుచుకుంటాం"

**ఎన్నికల్లో ఓడిపోతే ఈవీఎంలు, రాజ్యాంగ వ్యవస్థలపై బురదజల్లడం కాంగ్రెస్ నైజం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:
మిస్టర్ రాహుల్ గాంధీ.. భారతీయ జనతా పార్టీ ఎన్నడూ ఓట్లను చోరీ చేయదు. దేశ ప్రజల మనసులను గెలుచుకుంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
ఎన్నికల్లో గెలిస్తే తమ ఘనతగా చెప్పుకోవడం, ఓడిపోతే ఈవీఎంలు, ఎన్నికల సంఘంపై నిందలు వేయడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు, ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని కేంద్రమంత్రి అన్నారు. ప్రజలు ఛీత్కరించుకుంటున్నా కాంగ్రెస్ వైఖరిలో మార్పు రావడం లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తొలుత భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయినందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితికి, పోలీస్, మున్సిపల్ సిబ్బందికి, ప్రభుత్వ యంత్రాంగానికి, సహకరించిన నగర ప్రజలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
ఎన్నికల సంఘం, రాజ్యాంగ వ్యవస్థలపై రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరాధార ఆరోపణలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం చాలా బాగా పనిచేసినట్లు, కేరళలో కాంగ్రెస్ సీనియర్ నేత చెప్పినట్లు సర్ ద్వారా




దొంగ ఓట్లను తొలగిస్తే ఈసీ మంచిదైనట్లు ప్రచారం చేసుకున్నారని గుర్తుచేశారు. అదే ఇతర రాష్ట్రాల్లో బీజేపీ గెలిస్తే మాత్రం ఈవీఎంలు, ఎన్నికల సంఘం తప్పన్నట్లు మాట్లాడటం వారి రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌ది కాదని, రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన బాధ్యత ఈవీఎంలది కాదని స్పష్టం చేశారు. రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు ఏమాత్రం లేదని ఆయన పేర్కొన్నారు. 1975లో దేశంలో ఎమర్జెన్సీ విధించి, పత్రికా స్వేచ్ఛను హరించి, పౌర హక్కులను కాలరాసి, ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టి చీకటి రాజ్యాన్ని నడిపిన చరిత్ర కాంగ్రెస్‌దని నిలదీశారు. 2009లో తమ మాట వినడం లేదని ఏకంగా రాజ్యాంగబద్ధ ఎన్నికల కమిషనర్లను తొలగించాలని రాష్ట్రపతికి సిఫారసు చేసిన చరిత్రను గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా ఇందిరా పార్క్ వద్ద ధర్నాలు చేయాలన్నా కోర్టులకు వెళ్లి అనుమతులు తెచ్చుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉందని, అలాంటి వారు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు వెళ్లి "సోనియా గాంధీ కుటుంబం కోసం ప్రాణాలు అర్పిస్తా" అనడం సిగ్గుచేటని, ప్రజల సమస్యలను గాలికొదిలేసి గాంధీ కుటుంబ సేవలోనే గడుపుతున్నారని ఆక్షేపించారు. దేశ ప్రయోజనాల కోసం పని చేస్తున్న రాజ్యాంగ, భద్రతా వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని మండిపడ్డారు. "రాహుల్ గాంధీ ఏ ఒక్క వ్యవస్థనూ వదిలిపెట్టడం లేదు. ఆర్మీ చీఫ్, ఎయిర్‌ఫోర్స్, సర్జికల్ స్ట్రైక్స్, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్, లోక్‌సభ స్పీకర్, సీజేఐ, ఈడీ, సీబీఐ, ఇంటెలిజెన్స్ బ్యూరో, మీడియా హౌస్‌లతో పాటు చివరకు పార్లమెంట్, జీఎస్టీ వ్యవస్థలపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ విషప్రచారం చేస్తున్నారు. విదేశీ వేదికల మీద దేశ ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడటం ఆయన రాజకీయ అవగాహనారాహిత్యానికి నిదర్శనం" అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. "ఈ దేశాన్ని మా కుటుంబం మాత్రమే పాలించాలి, తమ తాత, నానమ్మ, తండ్రి ప్రధానులయ్యారు కాబట్టి నేనే ప్రధాని కావాలనే రాచరికపు భావజాలం, అహంకారం రాహుల్ గాంధీ మాటల్లో స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజల మధ్యే ఉంటూ సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. దేశంలో పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పన, ఉచిత రేషన్, రహదారులు, ఎయిర్‌పోర్టులు, మహిళా సంఘాలకు ప్రోత్సాహం వంటి ఎన్నో పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చామని పేర్కొన్నారు. గత 11-12 ఏళ్ల పాలనలో మోదీ ప్రభుత్వంపై ఒక్కటంటే ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని, గత యూపీఏ పాలన అంతా కుంభకోణాల మయంగా సాగిందని ఎద్దేవా చేశారు. స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అందుకే బీజేపీని పదే పదే ఆశీర్వదిస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136